ANDHRA JYOTHI, Vijayawada Regd. No H 643

Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	కేంద్ర ప్రభుత్వం ఉ. కు. పై.	రాష్ట్రప్రభుత్వం ఉ. కు. పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

చెక్కులేక మనీ ఆర్డర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 336 | విజయవాడ, జూన్ 9, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

కుక్కను అనుకరించిన మనిషి

లండన్, జూన్ 8 — పీటర్ దేవిస్ అనే 30 సంవత్సరాల చిత్రకారుడు వస్తూ తాగి రోడ్డువెంటమెలుతూంటే, ఒక పోలీసు కుక్క అతడిని చూచి మొరగసాగింది. తనను పోలీసు కుక్క పరిగెట్టి నందుకు కుపితుడైన ఆ తాగుబోతు కుక్కవైపు తిరిగి తాను కూడా కుక్కవలెనే మొరగసాగాడు. ఈ నేరానికి అతడికి ఒక మెజిస్ట్రేటు మూడు పౌన్ల జరిమానా విధించాడు.

ఈజిప్టుపై ఇజ్రాయెల్ కొత్త దాడులు

తొమ్మిది శత్రు విమానాలను కూల్చివేసినట్టు కయిరో ప్రకటన

"అసలు యుద్ధం ఇప్పుడే ప్రారంభమైంది, మా సైన్యాలు పోరాటాన్ని కొనసాగిస్తాయి" యని సిరియా వెల్లడి

సోవియెట్ ప్రధానికి, అరబ్ రాజ్యాధినేతలకు ప్రెసిడెంట్ నాసర్ నుంచి ప్రత్యేక సందేశాలు

ఎదుటిపక్షం అంగీకరిస్తే కాల్పుల విరమణకు తాము సంసిద్ధమేనని ఇజ్రాయెల్ స్పష్టీకరణ

"యుద్ధ విరమణ అనేది వుండబోద"ని కయిరో నుంచి వెలువడే "అల్ అఖ్బార్" అన పత్రిక నేడు తన సంపాదకీయంలో ప్రకటించింది.

ఇజ్రాయెలీ విమానాలు నేడు కయిరోకు చెందిన కొన్ని జిల్లాలపైన, సూయజ్ కాల్వ మండలంపైన దాడి చేశాయని ఈజిప్షియన్ సాయుధ దళాల ప్రధాన కార్యాలయం పకటించింది.

తొమ్మిది శత్రువిమానాలను కూల్చివేసినట్టు కయిరో రేడియో ప్రసారం చేసిన ఆ ప్రకటనలో వివరించారు.

పశ్చిమ ఆసియాలో అసలు యుద్ధం ఇప్పుడే ప్రారంభమైనదని, తన సైన్యాలు సమరాన్ని కొనసాగిస్తాయ', సిరియా నేడు తెలియ జేసింది.

ప్రెసిడెంట్ నాసర్ నిన్న సోవియెట్ రాయబారిని పిలిపించి, రష్యా ప్రధాని కోసిగిన్‌కు ఒక సందేశం అందజేసినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ ఆసియాలోని ఇతర రాజ్యాలు కూడా అంగీకరించే పక్షంలో తాము యుద్ధ విరమణకు సమ్మతిస్తామని ఇజ్రాయెలీ ప్రభుత్వం నేటి ఉదయం ప్రకటించింది. ఇజ్రాయెల్, జోర్డాన్ సరిహద్దున నేడు పోరాటాన్ని విరమించినట్టు టెల్‌అవివ్ ప్రకటించింది.

మధ్యధరా సముద్రతీర ప్రాంతం వెంట ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించిన ఇజ్రాయెలీ శతఘ్ని దళాన్ని ఈజిప్షియన్ విమానాలు తుడిచిపెట్టినట్టు ఈజిప్షియన్ సాయుధ దళాల ప్రధాన కార్యాలయం నేటి ఉదయం ప్రకటించింది.

భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం పదిగంటలకు కూడా లీబియన్ ఈజిప్షియన్ సైన్యాలు వీరోచితంగా శత్రువులను ఎదుర్కొని అణచివేయబడుతున్నట్టు సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించినదని కయిరో రేడియో వెల్లడించింది.

ఎలీ అలీపిక మధ్యధరా సముద్రతీరానికి మధ్య అనేకం ఇజ్రాయెలీ టాంకులు ధ్వంసమయిన స్థితిలో చిక్కుకొన్నట్టు రేడియో తెలియచేసింది.

గురువారం జరిగిన మెరికన్ విమానాల మూడు "ఎలీటన కార్యక్రమాన్ని నిర్వహించు" మాయెకీ కాల్వపై ఉత్తరం దిశ నుంచి దక్షిణం వరకు ఏకబిగిన ఈజిప్షియన్ దళాలు కనిపించగా ఆ ప్రకటనలో వెల్లడించారు.

ప్రెసిడెంట్ నాసర్ అల్జీరియా ఇన్ సిరియాల అధ్యక్షులకు, జోర్డాన్ రాజు హుస్సేన్‌కు నిన్న సందేశాలు పంపించినట్టు కయిరో రేడియో పిల్లడించింది.

రష్యా రాయబారి నేటి సాయంత్రం పిలిచి ప్రధాని కోసిగిన్‌కు పంపించిన సందేశం ఆయనకు అందజేసినట్టు కూడా అంతకుముందు ఆ రేడియో తెలియజేసింది.

యుద్ధం ప్రారంభమైనది మొదలు ప్రెసిడెంట్ నాసర్ ఎట్టి ప్రకటనలు చేయలేదు. నాసర్‌ను తిరిగిరాడు ద్వారా ఎదుటి చక్కుడ్డి చేరానే ఎడిక పదం కు అధారంలేదు.

యుద్ధ విరమణకు ఇజ్రాయెల్ సమ్మతి

యుద్ధ విరమణ విషయం ఇజ్రాయెలీ ప్రభుత్వం సమ్మతి ఐ భద్రతా సంఘానికి తెలియజేయడానికి విదేశాంగ మంత్రి అబ్బా ఎబన్‌కు అధికారమిస్తూ ఇజ్రాయెలీ ప్రభుత్వం నిర్ణయించినట్టు నేటి తెల్లవారు జామున అధికార ప్రకటన వెలువడింది.

అయితే దీనికి సంబంధించిన ఇతర వివరాలు కూడా యుద్ధ విరమణకు తమ అంగీకారం కొన్ని ప్రకటనలో పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ దళాలను ఉపసంహరించాలని ఈజిప్టు ప్రతినిధి విజ్ఞప్తి

భద్రతా సమితి జూన్ 8 (ఐ.ఎ.) భారత కాలమానం ప్రకారం రాత్రి 1.30 గంటలకు సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని తీర్మానాన్ని అమోదించిన పిదప ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి మహమ్మద్ అవాద్ ఎలికోపి మాట్లాడుతూ ఇజ్రాయెలీ వెంటనే యుద్ధాన్ని విరమించాలని, యుద్ధం ప్రారంభించకపోవడానికి ముందున్న స్థావరాలకు సైన్యాన్ని ఉపసంహరించు కొనాలని భద్రతా సంఘం ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

ఇజ్రాయెలీ దుర్రాక్రమణదారుగా ఖండించాలని కూడా ఆయన భద్రతాసంఘానికి విజ్ఞప్తిచేశారు.

ఇజ్రాయెల్ దుర్రాక్రమణ వాదనను అమెరికా సమర్థిస్తున్నదా అని శ్రీ ఎలికోపి ప్రశ్నించారు.

ఇజ్రాయెల్ తన దుర్రాక్రమణను విరమించి, యుద్ధం ప్రారంభం కావడానికి ముందున్న స్థావరాలకు, పూర్వపు యుద్ధ విరమణ రేఖకు వెనుకకు ఉపసంహరించుకొనాలని ఆయన అన్నారు.

జోర్డాన్ ఈ తీర్మానాన్ని అమోదించినా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.

ఇజ్రాయెలీ దుర్రాక్రమణకు అమెరికా, బ్రిటిషు విమానాలు తోడ్పడ్డాయని విషయం విన్నవించాయని శ్రీ ఎలికోపి వివరించారు.

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి సమాధానమిస్తూ అరబ్ రిపబ్లిక్ దుర్రాక్రమణకు తలపడ్డారని, అమెరికా, బ్రిటన్‌లు ఇజ్రాయెల్‌కు తోడ్పడ్డాయనేది అపూర్వ కల్పన అన్నారు. సహాయం లేకుండానే ఇజ్రాయెల్ పోరాడింది అన్నారు.

తీర్మానాన్ని అమోదించిన వెంటనే కెనడా ఫ్రెంచి బాంబర్ విమానాలను పడగొట్టినట్టు ప్రతినిధి విన్నవించారు. నేడు అమోదించిన రెండు యుద్ధవిరమణ తీర్మానాలను సమర్థంగా అమలుజరపాలని భద్రతా సంఘం అధ్యక్షుడికి విజ్ఞప్తిచేశారు.

రష్యా ప్రతినిధి శ్రీ పెరెరెంకో తీర్మానాన్ని ఎతిపాదిస్తూ, నిన్న రాత్రి ఏకగ్రీవంగా అమోదించిన యుద్ధ విరమణ తీర్మానాన్ని జోర్డాన్ మాతృదేశ అమోదించగా, యుద్ధం కొనసాగుతున్నదని అన్నారు.

సమ్మెట భద్రతా సంఘం భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి 1.30 గంటల నుంచి ఎత్తిమ ఆసియాలో అన్ని రకాల యుద్ధ కార్యకలాపాలను నిలిపివేయాలనే రష్యా తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించింది.

శ్రీ పెరెరెంకో తన ప్రసంగంలో ఇజ్రాయెల్ దుర్రాక్రమణ విధానాన్ని ఖండించారు.

పోరాటం కొనసాగిస్తామని సిరియా ప్రకటన

డెమాస్కస్, జూన్ 8 — పశ్చిమ ఆసియా యుద్ధం ఇప్పుడే ప్రారంభమైనదని, తన దళాలు పోరాటాన్ని కొనసాగిస్తాయని సిరియా నేడు ప్రకటించింది.

"యుద్ధం ఇప్పుడే ప్రారంభమైంది. అది కొనసాగుతుంది. స్థిరంగా విలువిడి. ప్రతి రోజు యుద్ధరంగంలోకి దళాలను పంపగలిగిన వారిని విజయలక్ష్మి వరిస్తుంది" అని డెమాస్కస్ రేడియో ప్రకటించింది.

"ధర్మంకోసం పోరాడుతున్న అరబ్బులు విజయంవైపు దారితీస్తారు." అని కూడా ఆ రేడియో వివరించింది.

నేటి ఉదయం తమ విమాన శతఘ్నులు మూడు ఇజ్రాయెలీ విమానాలను కూల్చివేసినట్టు సిరియా రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఇజ్రాయెల్-సిరియన్ సరిహద్దులో ఇజ్రాయెల్ దూరభాగంలో పరిమితుల్లోనికి విన్నరి టాంకులు కొచ్చుకొనిపోయినట్టు సిరియా తెలియజేసింది.

చేరొక ప్రకటనలో మరి రెండు ఇజ్రాయెలీ విమానాలు పడగొట్టినట్టు సిరియా తెలియజేశారు.

భద్రతా సంఘానికి ఇజ్రాయెల్ లేఖ

న్యూయార్క్ సమితి, జూన్ 8 — ఇజ్రాయెల్‌కు జోర్డానుకు మధ్య భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 1.30 గంటలనుంచి యుద్ధ విరమణ అమలులోకి వచ్చినట్టు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్బా ఎబన్ రాత్రి భద్రతా సంఘానికి తెలియజేశారు.

భద్రతా సంఘం అధ్యక్షుడు శ్రీ హాన్స్ పెటెరికి ఒక లేఖ వ్రాస్తూ, ఇతరరాజ్యాలు అంగీకరిస్తే ఇజ్రాయెల్ కూడా యుద్ధ విరమణకు సమ్మతిస్తుందని తాను సమితి ప్రధాన కార్యదర్శికి తెలియజేశానని వివరించారు.

ఈ మేరకు తనకు తన ప్రభుత్వంనుంచి అధికారపూర్వకంగా కబురు అందినట్టు ఆయన తెలియజేశారు.

యుద్ధవిరమణ జరగదని కయిరో పత్రిక ప్రకటన

కయిరో, జూన్ 8 — యుద్ధవిరమణ జరగబోదని 'అల్ అఖ్బార్' అనే పత్రిక నేడు తన సంపాదకీయంలో ప్రకటించింది.

ఇజ్రాయెల్‌తోను, ఇజ్రాయెల్ వెనుకనున్న దేశాలతోను చివరి రక్తం బొట్టు వున్నంతవరకు పోరాడతామని ఆ పత్రిక తన వాక్యాలలో వివరించింది.

యుద్ధరంగం నుంచి పశ్చిమదిక్కుకు అరబ్ రిపబ్లిక్ సైనిక శకలాలు విరమణ రంగం వయివిస్తున్నట్టు, వ్యతిరేక దిశలో ఒక్కటి వెళ్ళడంలేదని సూయెజ్ నుంచి కయిరో ఎమన్న యాత్రికులు చెప్పారు.

యంత్రాలు చెడిపోవడంవల్ల వివిధ విమానాలవల్లగాని కొద్దిమంది చెడిపోయిన 51 ట్రక్కులు ఎదిరివున్నట్టు వారు తెలియజేశారు.

లోకంతీరు

"నా పరీక్ష పోయిందని ఎందుకలా చిందులు తొక్కుతావు? పరీక్షకు వెళ్లిన వాళ్ళంతా ప్యాసవుతారా, ఎక్కడన్నా."

15వ తేదీనాటికి పంటకాల్వలకు కృష్ణానది నీరు

విడుదల చేయడం సాధ్యంకావచ్చునని ఇరిగేషన్‌మంత్రి శ్రీ సిద్దారెడ్డి ప్రకటన

ఆంధ్రజ్యోతి (ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 8 — పంటకాలాల సాగుబడికి కృష్ణానది నుంచి నీరు 15వ తేదీ నాటికి విడుదల చేయబడగలదని భావిస్తున్నట్టు ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి నేడు పత్రికల వారికి తెలిపారు.

అయితే కృష్ణానది నీటిని విడుదల చేయడానికి మైనరీ ఇరిగేషన్ కార్యక్రమాలను పూర్తిచేయడానికి రాష్ట్రం నుంచి 10 కోట్ల ఋణాన్ని కేంద్రాన్ని కోరినట్టు మంత్రి సిద్దారెడ్డి వెల్లడించారు. మైనరీ ఇరిగేషన్ పనుల నిమిత్తం రాష్ట్ర బడ్జెట్‌లో మూడు కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం కేటాయించినదని ఆయన చెప్పారు.

గత సంవత్సరం ఈ పనులకు సుమారు అరు కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యయంచేసినట్టు శ్రీ సిద్దారెడ్డి తెలియజేశారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఎక్కువ ధనాన్ని ఖర్చు చేయడానికివీలుగా ఎగ్రికల్చరల్ రంగం, ఎలక్ట్రిసిటీ రంగంలో ఖర్చును తగ్గించుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సూచించిన్నట్టు శ్రీ సిద్దారెడ్డి చెప్పారు.

పోలవరం వంటి ప్రాజెక్టులపని ప్రమాణాలకు నిలిచిపోయినవనటికి కర్ణాటం చేసిన లేకిన్నా ... ప్రాజెక్టులు ... చేయుటం అవసరం కాదోన్న ... యాన్ని మంత్రి సిద్దారెడ్డి వ్యక్త చేశారు.

రాష్ట్రానికి తగినన్ని ... వనరుల ... లేనిపక్షంలో కొన్ని ప్రాజెక్టులపై పనులను నిలిపివేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్లానింగ్ కమిషన్ ... కోరినట్టు హింపు చెప్పినట్టు అధికార వర్గాల నుంచి అందిన వార్తలబట్టి తెలుస్తున్నది. అయితే నాగార్జున సాగర్ ప్రాజెక్టు త్వరితంగా పూర్తి చేసే నిమిత్తం ... ప్రాజెక్టు ఎక్కువ మొత్తాలను కేటాయించాలని వారి అభిప్రాయం కాదని తెలుస్తున్నది.

తగినన్ని లాభకర వనరులు నిధి గా లేని ఎక్కడో అన్ని ప్రాజెక్టులు మిగిలిపోకుండా కాలాన్ని వ్యయం చేయబడతాయి.

ఒక పెద్ద ప్రాజెక్టునిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయకమనే సమస్యలేదు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 8 — పట్టణంలో నేడు గరిష్ఠ ఉష్ణోగ్రత 118 డిగ్రీలు

పోరాట విరమణకు సౌదీ అరేబియా తిరస్కృతి

బీరూట్, జూన్ 8 — భద్రతా సంఘం యుద్ధ విరమణ తీర్మానాన్ని సౌదీ అరేబియా అమోదించదని అద్దా రేడియో ప్రకటించింది.

పాలస్తీనా ప్రజలకు పాలస్తీనాను తిరిగి అప్పగించనంత వరకు ఈ తీర్మానాన్ని సౌదీ అరేబియా అమోదించదని కాబినెట్ మంత్రిత్వ శాఖ వారలు రెడియోకు తెలియజేసినట్టు రేడియో వివరించింది.

లెబనాన్‌లో అమెరికన్ పౌరులందరూ వెంటనే ఖాళీచేసి, బీరూట్‌లోని అమెరికన్ యూనివర్సిటీ భవనాలకు కోలాంచి

యుద్ధవిరమణకు టునీసియా సరే

టునిసి, జూన్ 8 — ఇజ్రాయెలీ దళాలు తమ పరిహద్దుల వెనుకకు ఉపసంహరించుకొనాలనే మరుక్షణమే టునీసియా యుద్ధ విరమణను సమ్మతిస్తుందని టునీసియన్ అధికార వర్గాలవారు గతరాత్రి ఇక్కడ తెలియజేశారు.

ఈజిప్షియన్ సేనలలో అల్లకల్లోలం

వాటిలో చాలాభాగం తిరోగమిస్తున్నట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రధానాధికారి ప్రకటన

జోర్డాన్‌రాజు అమ్మాన్‌నుంచి లండన్ వెడుతున్నట్టు వదంతులు

టెల్‌అవివ్ జూన్ 8 —

ఈజిప్షియన్ సేనలలో అధికభాగం కల్లోలితమై పలాయన మౌతున్నవని, సినాయ్‌లో చాలాభాగాన్ని తాము ఆక్రమించుకున్నామని ఇజ్రాయెలీ సైనిక ప్రధానాధికారి ఇజ్జక్ రాబిన్ నిన్నరాత్రి ప్రకటించాడు.

ఈజిప్షియన్‌లు సూయజ్‌కాల్వ వెనుక తలదాచుకొనడానికి యత్నిస్తున్నారని. కాని పోరాటం కొనసాగుతున్నదని ఆయన అన్నాడు.

జోర్డాన్‌రాజు హుస్సేన్ అమ్మాన్‌నుంచి లండన్ బయలుదేరినట్టు బ్రిటిష్ టెలివిజన్ సంస్థ ప్రకటించింది. అయితే బ్రిటిష్ విదేశాంగశాఖగాని, లండన్‌లోని జోర్డాన్ రాయబారి కార్యాలయంగాని ఈ వార్తను ధ్రువపరచలేదు

ఇజ్రాయెల్ పేనలు ఉత్తర రంగంలో దళాన్నికూడా పరిమార్చి నామని ఆయన రోమానను, మధ్య సినాయ్ రంగంలో వీరోచితంగా కపకాపాను దక్షిణ రంగంలో మిత్రాకనుమను చేదుకున్నట్టు జనరల్ రాబిన్ ప్రకటించాడు.

యుద్ధం ప్రారంభమైన వెంటనే ఇజ్రాయెలీ ప్యారాట్రూపర్ దళాలు ఈ కనుమను వశపరచుకున్నవని ఆయన చెప్పాడు.

జోర్డానియన్ రాయబారి శ్రీ అబ్దుల్ హమీద్ షరాఫ్, ఇతర దౌత్య అధికారులు ఇక్కడ సియాపినో విమానాశ్రయంలో రాజుకొసం నిరీక్షిస్తున్నట్టు తెలియవచ్చింది. రాజు హుసేన్ లండన్ వెడుతూ మధ్యలో ఇక్కడ ఆగగలరని భావిస్తున్నారు.

బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఖండన

లండన్ జూన్ 8 — జోర్డాన్ రాజు హుస్సేన్ బ్రిటన్ వయిపై వస్తున్నట్టు వదంతులలో నిజంలేదని నేడిక్కడి బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఖండించాడు.

రాజు హుసేన్ అమ్మాన్‌నుంచి వచ్చి సమీప లండన్ వస్తున్నట్టు వ్యాపించిన వదంతులు కిరవాదనవని అమ్మాన్ నుంచి అందిన సమాచారం తెల్పుతున్నట్టు ఆయన పకటించాడు.

అమ్మాన్ నుంచి రాజు హుస్సేన్ నిష్క్రమణ

రోమ్ జూన్ 8 — జోర్డాన్ రాజు హుస్సేన్ అమ్మాన్ నుంచి స్థానిక కాలమానం ప్రకారం నిన్న రాత్రి 8 గంటలకు బయలుదేరి వెళ్ళినట్టు ఇక్కడ ప్రకటించారు.

జోర్డానియన్ రాయబారి శ్రీ అబ్దుల్ హమీద్ షరాఫ్, ఇతర దౌత్య అధికారులు ఇక్కడ సియాపినో విమానాశ్రయంలో



1967 జూన్ 9 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి
సూర్య మి మ॥ 11-16 మృగశిర: మ॥ 11-5
వర్జ్యం: రా॥ 7-34 నుంచి 9-13 వరకు

• • •

1967 జూన్ 10 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ విదియ
విదియ: మ॥ 11-19 ఆరుద్ర: మ॥ 12-38
వర్జ్యం: రా॥ 12-46 నుంచి 2-23 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

తొలిచర్య

పశ్చిమ ఆసియాలో అన్ని రాజ్యాలు యుద్ధ విరమణ చేయాలని భద్రతా సంఘం ఆదేశించింది ఈ విషయమై అది చేసిన రెండవ తీర్మానంలో యుద్ధ విరమణకు గడువును కూడా నిర్దేశించింది ఈ వాక్యాలు వాస్తున్న సమయానికి జోర్డాన్ మాత్రమే భద్రతా సంఘం ఆదేశాన్ని అంగీకరించింది. అరబ్ రిపబ్లిక్, సిరియాలు యుద్ధ విరమణ చేయడానికి తిరస్కరించాయి అన్ని అరబ్ రాజ్యాలు యుద్ధ విరమణకు అంగీకరిస్తే తాను కూడా అంగీకరిందగలనని ఇజ్రాయెల్ ఒక షరతు పెట్టింది.

భద్రతా సంఘం తీర్మానం ఒక గడువులోపల యుద్ధాన్ని ఆపివేయాలని మాత్రమే నిర్దేశిస్తున్నది ఆ తర్వాత జరగవలసిన చర్యల జోలికి అది పోవడంలేదు. అందుచేత ఇది తక్షణం జరగవలసిన తొలి చర్య మాత్రమే.

యుద్ధ విరమణ తర్వాత జరగవలసిన చర్యలను కూడా అదే తీర్మానంలో నిర్దేశించవలసివస్తే అసలు ఏ తీర్మానం సాధ్యపడేది కాదు. ఆలస్యం జరిగినకొద్దీ పశ్చిమ ఆసియా సంక్షోభం మరింత తీవ్రమయ్యేది. అందువల్లనే అమెరికా [illegible] అనంతరం చర్యల ఆలోచన [illegible] వాయిదా వేసి తక్షణ చర్యగా యుద్ధ విరమణ జరగాలని ఆదేశించాయి. తక్షణ రెండు అగ్రరాజ్యాల మధ్య ఏకవాక్యత వల్ల తీర్మానానికి బలం చేకూరుతున్నది అని తను పలుకబడిని. ఒత్తిడిని ఉపయోగిస్తే కొంచెం ముందు వెనుకలుగా పశ్చిమ ఆసియా రాజ్యాలు భద్రతా సంఘం ఆదేశాన్ని పాటించక తప్పదనే ఆశించవచ్చు.

యుద్ధ విరమణ అనంతరం జరగవలసిన ముఖ్య చర్య ఏది? ఇజ్రాయెల్, అరబ్ సైన్యాలు తమ యథాపూర్వ స్థానాలకు మరలిపోవాలి ఈ విషయమై ఇండియా సమంజసమైన ప్రతిపాదన చేసింది ఉభయ సైన్యాలు జూన్ నాలుగవ తేదీ నాటి స్థావరాలకు మరలిపోవాలని ఇండియా సూచించింది. అంటే ఈ సూచన ప్రకారం యుద్ధం ప్రారంభం కావడానికి ముందు పరిస్థితిని పునరుద్ధరించడం జరుగుతుందన్న మాట. అయితే, ఈ సూచన అమెరికాకు అంగీకారం కాలేదు.

ముందుగా దెబ్బతీయడం వల్లనే కావచ్చు ఇజ్రాయెల్ సైన్యాలు అన్ని వైపులకు పురోగమించాయి. అరబ్ రిపబ్లిక్ వైపున గాజా ప్రాంతాన్ని ఆక్రమించుకొనడమే గాక, సూయజ్ కాల్వను కూడా అవి సమీపించాయి టిరాన్ జలసంధిని అవి వశపరచుకొనడంతో అకాబా సింధుశాఖ దిగ్బంధాని, అవి చేదించాయి మరొక వైపున జోర్డాన్‌లోనికి అవి చొచ్చుకొని వెళ్ళాయి ఈ అపజయాల కారణంగా అరబ్ రాజ్యాలు యుద్ధ విరమణకు అంగీకరించక పోవడం సహజమే కాని, యుద్ధం కొనసాగితే వాటికే మరింత నష్టం

ఇజ్రాయెల్ తన సైనిక విజయాలను స్వప్రయోజనాలకు వినియోగించుకోవచ్చు. తాను కొత్తగా ఆక్రమించిన భూభాగాలలో కొన్నిటిని తన స్వాధీనంలో వుంచుకోవాలని అది కోరిన, మరి ఇంకా మైన ఏ, గొంతెమ్మ కోర్కెలను అది కోరినా అవి సమర్థనీయం కాజాలవు. దాని పక్షాన వున్న న్యాయం ఒక్కటే: ఒక స్వతంత్ర రాజ్యంగా దాన్ని మనగలగనివ్వాలి దాన్ని దిగ్బంధించేయడానికి, రూపు మాపడానికి అరబ్ రాజ్యాలు తమ యత్నాలన్నింటిని విరమించుకోవాలి దాని సరిహద్దులను దాటి విద్రోహచర్యలు జరిపబోమని అరబ్ రాజ్యాలు హామీ ఇవ్వాలి. ఇంతకు మించి అది ఏ కోర్కె కోరినా అందుకు తన సైనిక విజయాలను వినియోగించుకున్నా ప్రపంచ రాజ్యాల సానుభూతి దానికి వుండదు

అందువల్ల యుద్ధ విరమణ తర్వాత చర్యగా యథాపూర్వ స్థితిని పునరుద్ధరించడానికే భద్రతా సంఘం, ముఖ్యంగా అమెరికా, రష్యాలు యత్నించాలి. అంతేకాదు, పశ్చిమ ఆసియాలో చీటికి మాటికి ఉద్రిక్తతకు కారణమవుతున్న విద్వేషాలను అంతరింపజేసి, ఇజ్రాయెల్, అరబ్ రాజ్యాలమధ్య శాంతియుత సహజీవనాన్ని సాధించడానికి అవి కృషి చేయాలి. నిజానికి, ప్రస్తుత సంక్షోభం ఈ రెండు అగ్రరాజ్యాలు పశ్చిమ ఆసియాను తమ ప్రచ్ఛన్న యుద్ధానికి రంగస్థలంగా వినియోగించుకోవడం వల్ల, ఒకటి అరబ్‌లను, మరొకటి ఇజ్రాయెల్‌ను పురికొల్పడం వల్ల సంభవించింది. వాటి ప్రమేయం లేనినాడు కిమంగా యూదులకు, అరబ్‌లకు మధ్య శాంతియుత సహజీవనం సాధ్యం కాగలదు

సమంచిత నిర్ణయం

ఉపాధ్యాయుల రిక్రూటింగ్ మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరిస్తున్నట్టు విద్యా మంత్రి శ్రీ రాఘవులు ప్రకటించడం సంతోషకరం. ఖర్చులో పదిశాతం పొదుపుచేసే ఉద్దేశంతో ప్రభుత్వం రిక్రూటింగ్‌కు నిర్ణయించినప్పుడు రాష్ట్ర ఉపాధ్యాయవర్గంలో చాలా అసంతృప్తి చెలరేగింది. అసలే అంతంత మాత్రపు జీతాలతో సతమతమవుతున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం నిరుద్యోగానికి కూడా గురిచేయబోవడం నిజంగా ఆందోళనకరమైనదే. రిక్రూటింగ్ పద్ధతికూడా సమంజసంగా లేదని, పదిశాతం పొదుపు లక్ష్యాన్ని మించి రిక్రూటింగ్ జరుగనున్నదని ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు

చివరకు, ప్రభుత్వం తన ఉత్తర్వులను ఉపసంహరించుకోబోవడం హర్షించదగు విషయం తప్పనిసరి సందర్భాలలో రిక్రూటింగ్ ఏ స్వల్పంగానైనా జరిగితే అది వేరే విషయం. అటువంటి సందర్భాలను తాము స్వయంగా పరిశీలిస్తామని విద్యామంత్రి హామీ ఇచ్చారు. ఆ విధంగా తొలగించిన ఉపాధ్యాయులకు ఇతర విధాలుగా ఉపాధి ఏర్పాట్లు చేయడం కూడా సమంజసం

విస్తరణకు కంటె, పటిష్ఠతకు తాము ఎక్కువ ప్రాధాన్య మివ్వనున్నట్టు విద్యామంత్రి తెలిపారు ఇదికూడా ప్రస్తుత పరిస్థితులలో మంచిదే. శక్తిని, అవసరాన్ని మించి పాఠశాలలను పెంచుకుంటూ పోవడంకంటె, ఉన్న పాఠశాలలకు సరియైన భవనాలను, ఇతర సౌకర్యాలను సమకూర్చడం, విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచడం అవసరం; ఇది జరగనందువల్ల విద్యార్థులలో ప్రమాణాల పతనం, ఉపాధ్యాయులలో సామర్థ్య లోపం కూడా సంభవిస్తున్నాయి కొత్తగా విదక్షిణ లేకుండా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి బదులు ప్రస్తుతానికి ఉన్న ఉపాధ్యాయులకే ఇతోధిక సౌకర్యాలను సమకూర్చడంపట శ్రద్ధ వహించదలచినందుకు కూడా విద్యామంత్రిని అభినందించాలి.

ఘెరావ్ ప్రాబల్యం

ఎక్కడ చూచినా ఘెరావ్ ప్రాబల్యం ఎక్కువైపోతున్నది పశ్చిమ బెంగాల్‌లో ఇది ప్రారంభమైంది; ఇప్పుడు దాదాపు అన్ని రాష్ట్రాలకు అంటువ్యాధివలె వ్యాపించింది.

జీవితమే, లోకమే ఘెరావ్ మయమైపోతున్నది. రోజు రోజుకు పెరిగిపోతున్న ధరలు ప్రజలను ఘెరావ్ చేస్తున్నాయి. ప్రభుత్వాలు పెంచుతున్న పన్నులు ఘెరావ్ చేస్తున్నాయి. ఎంతకీ తగని ఎండలు ఘెరావ్ చేస్తున్నాయి ఘెరావ్ ప్రభావం రణజిపువరకు వెళ్ళినట్టుంది. ప్రెసిడెంట్ నాసర్ ఇటు అకాబాను, అటు సూయజ్‌ను ఘెరావ్ చేసివేశారు. ప్రపంచాన్నే యుద్ధ మేఘాలు ఘెరావ్ చేస్తున్నాయి

మూలారంలోకి పోతే ఘెరావ్ చాలా మంచిదేనట. వివాహమైన తర్వాత గృహప్రవేశ సమయంలో చూడండి—నూత్న వధూవరులు ఒకరిపేరు ఒకరు చెప్పేవరకు పేరింటాళ్లు చుట్టు ముట్టుతారు అదీ అసలు ఘెరావ్. దాన్ని పశ్చిమ బెంగాల్‌లో కార్మికులు యజమానులను చుట్టు ముట్టడంగా అతివాదులు మార్చివేశారు. ఎంత రసవంతమైన ఆచారం ఎలా మారిపోయిందో?

పాత ఆచారాన్ని కొత్తపద్ధతిలో ప్రచారానికి ఎలాగూ తెచ్చారు కనుక, పాతమాటను కూడా మార్చివేస్తే మంచిదేమో. ఘెరావ్ ఘోరమైనది కాబట్టి, "ఘోరావ్" అని ఎందుకనరాదు?

అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయెల్ యుద్ధం — పూర్వాపరాలు

నేను కిందటి వారాంతంలో బైరూట్‌ను వదలి పెటినప్పుడు ప్రతి అరబ్ నన్ను అడిగిన ప్రశ్న: "యుద్ధం వస్తుందా?"

ఇప్పుడు యుద్ధం రానేవచ్చింది. అంతర్జాతీయ జోక్యం వుండేనో, లేదా ఏదో ఒక పక్షం పూర్తిగా విజయం పొందనేనో తప్ప ఈ యుద్ధం ఆగదు.

ఈజిప్టు ఇజ్రాయెల్ మధ్య యుద్ధం అనివార్యమని ఆ ప్రాంతంలోని రాజకీయ పరిశీలకులు అంటూవచ్చారు. ఇజ్రాయెల్ రేవుపట్టణం బలాత్ కు నౌకలు వెళ్ళకుండా ఓరోధించడానికి వీలుగా టిరాన జలసంధిని దిగ్బంధం చేయగలమని చేసిన హెచ్చరికకు నాసర్ కట్టుబడి వుండక తప్పలేదు. అలాగే ఈ సందర్భంలో నాసర్ పర్యను చూస్తూ వూరుకోవడం ఇజ్రాయెల్‌కు సాధ్యంకాలేదు.

ఇజ్రాయెల్ ఇంత త్వరపడి చర్యతీసుకొనడానికి కారణమేమంటే తన తరపున టిరాన జలసంధి దిగ్బంధాన్ని ఏర్పాటు చేయడం ఏ అగ్రరాజ్యానికి సాధ్యంకాదని అది తెలుసుకొనడమే. అందువల్ల, తాను ఒంటరిగానే పోరాడాలని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి బ్రిగేడియర్ జనరల్ మోషే దయాన్ అన్నాడు.

కిందటి సంవత్సరం నవంబర్ 13 వ తేదీన కామూపై ఇజ్రాయెల్ దాడిచేసి నప్పటి నుంచి ఈ పరిస్థితి ప్రారంభమైంది. అరబ్ నాయకులలో అక్కడ ఏకీభావం బాగా ప్రారంభమైనది. ఇజ్రాయెల్ బలానికి తమ దౌర్బల్యమే కారణమని వారు గ్రహించారు. తన సరిహద్దులను కాపాడుతున్నది గాజాలోని సమితి దళమనీ నాసర్ గుర్తించాడు. తరుణం రాగానే సమితి దళానికి స్వస్తి చెప్పందగిలనని నాసర్ తన విమర్శకులకు ప్రముఖేటు సంధానంలో హామీ నివ్వడం జరిగింది కూడా.

అప్పటినుంచి సిరియన్‌లు ఇజ్రాయెల్‌పై గెరిల్లా దాడులు చేయసాగారు కాని, గత ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ సిరియాపై విమానదాడులు జరపడ ద్వారా ఈ దాడులకు సమాధాన మిచ్చింది. అయితే, అప్పుడు నాసర్ సిరియాకు సహాయం చేయలేదు. ఈ రెండురాజ్యాలమధ్య జరిగిన రక్షణ ఒప్పందం క్రింద అయిన సిరియాకు సహాయం చేయవలసి వుంది. కాని, ఆయన అలా చేయకపోవడం వల్ల విమర్శకు గురైనాడు.

నాసర్‌ను రెచ్చగొట్టిన ఇజ్రాయెల్

కామూను నాశనం చేయడంద్వారా ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ నాసర్‌ను రెచ్చగొట్టింది. అందువల్ల,

శ్రీ
టామ్ లిటిల్

తనకు దారితీకంగాను, న్యాయశాస్త్రరీత్యాను హక్కుగల అకాబా సింధుశాఖలో ఇజ్రాయెల్‌పై దెబ్బతీయాలని నాసర్ నిర్ణయించుకున్నాడు. ఇజ్రాయెల్‌లోని బలాత్ రేవుపట్టణానికి టిరాన జలసంధి గుండా నౌకలు వెళ్ళే హక్కును 1956 సూయజ్ దండయాత్ర తరువాత ఇజ్రాయెల్ సాధించింది. నిజానికి, బలాత్ అరబీ గ్రామం. 1949 లో జరిగిన యుద్ధ విరమణ ఒప్పందం తరువాత ఈగ్రామాన్ని ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్నది. అందువల్ల, ఇది ఇజ్రాయెల్ అధీనంలో వుండడానికి సమితి అనుమతిలేదు.

ఈ జలసంధిపై తాను దిగ్బంధం విధిస్తే, తాను ఇజ్రాయెల్‌నుంచి, అంతర్జాతీయంగాను ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వస్తుందని నాసర్‌కు తెలుసు ఇజ్రాయెల్‌ను రష్యా సమర్థించదని కూడా ఆయనకు తెలుసు.

అందువల్ల, తాను ఇతర అరబ్ రాజ్యాలు కలిసి ఇజ్రాయెల్‌ను ఓటువరించవచ్చునని, లేదా ఓడించవచ్చునని ఆయన వుద్దేశ్యం.

ఈ పరిస్థితిలో సమితి జోక్యం కల్పించుకుంటుంది. నిజానికి భద్రతా సంఘం ఇప్పటికే చర్యలు గైకొంటున్నది. మరి, ఇతర రాజ్యాలు ఏవైనా ఈ యుద్ధంలో పైచేయిగా జోక్యం కల్పించుకునే అవకాశం కనిపించదు.

నాసర్‌కు ఏదో రకమైన విజయం కలగాలని రష్యా కోరుకున్నది. ఆయన కృషిఫలాన్ని పంపాలిందాలని కూడా యత్నిస్తున్నది అయితే మధ్య ప్రాచ్య పరిస్థితి చేయిదాటి పోవాలని రష్యా భావిస్తున్నదని చెప్పలేము. మధ్యప్రాచ్యంలో తమ పలుకుబడి పెరిగిందని భావించినప్పుడు అది ఇతర పాశ్చాత్య రాజ్యాలతో కలిసి యుద్ధవిరమణకు విజ్ఞప్తిచేస్తుంది.

నాసర్ పైచేయి అందనాలు పరైన పైతే అరబ్‌లు నెగ్గేను. విరైతే జెరూసలెంను స్వాధీనం చేసుకొనగలుగుతారు. అప్పుడు ఈజిప్టు జోర్డాన్‌ల మధ్య ఒక వంతెన ఏర్పడుతుందని చెప్పారు. అలాకాక నాసర్ అందనాలు తప్పి అరబ్‌లకు ఈసారికూడా పరాజయమే కలిగితే, ఆయన పలుకుబడి దెబ్బ తింటుంది. అరబ్ ప్రపంచంలో అప్పుడు కొత్త తిరుగుబాట్లు బయలుదేరవచ్చు.

ఎమైనా, ప్రస్తుతం అరబ్ ప్రపంచంలో అందరి పెదవులపై ఒకే మాటవున్నది—అది—"నాసర్." అరబ్ ప్రపంచంలో ఆయన శత్రువులు సయితం ఆయనను ఇప్పుడు ప్రశంసిస్తున్నారు. కాని, అరబ్‌లకు కలుగుతున్న పరాజయాలవల్ల ఆయన భవిష్యత్తు ఎలా వుంటుందో చూడాలి.

(నాఫెన్)

"పెన్షన్లు పెంచే ప్రశ్న లేదు"

రాజ్యసభలో శ్రీ మురార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 8— పెన్షన్‌ల మొత్తాన్ని పెంచే ప్రశ్న లేదని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిన్న రాజ్యసభలో స్పష్టంచేశారు.

శ్రీమతి రాజగోపాల్ శ్రీ డి. ఛెంగారి మరికొందరు సభ్యులు అడిగిన అనుబంధపు ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆర్థిక వనరులు చాలా తక్కువగా వున్నాయని, అందువల్ల పెన్షనర్లకు తమకు పూర్తి సానుభూతి వున్నప్పటికి పెన్షన్లను పెంచడం సాధ్యం కాదని శ్రీ మురార్జీ దేశాయి తెలియజేశారు.

పోస్టేజి హెచ్చింపు ప్రతిపాదన

మంత్రికి వార్తా పత్రికల సంపాదకుల సంఘం విజ్ఞాపన

న్యూఢిల్లీ, జూన్ 8— అఖిల భారత చిన్న మధ్యతరగతి వార్తా పత్రికల సంపాదకుల సంఘం ప్రకటించిన వర్గం కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్‌ను నిన్న ఇక్కడ కలుసుకొన్నది.

సంఘం కార్యదర్శి శ్రీ రామ శంకర్ మంత్రికి ఒక విజ్ఞాపన సమర్పిస్తూ దినపత్రికలకు పోస్టేజిలో తలపెట్టిన హెచ్చింపువల్ల చిన్న పత్రికలు ఇబ్బందులకు గురికావలసి వస్తుందని తెలియజేశారు.

వార్తలలో వ్యక్తి

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు

గమాల్ అబ్దుల్ నాసర్

త్రవ పలుకబడి క్షీణించే సమయంలో ఏదో ఎత్తుగడవేసి దాన్ని పెలుపు కొనడంలో నిర్విరామయిన నాసర్ ఈసారి ఇజ్రాయెల్‌తో సంఘర్షణను కూడా ఆ ఎత్తుగడలో ఒక భాగంగానే కొని తెచ్చుకున్నాడని కొందరు ఆలోచించినప్పటికీ నేటి అరబ్ ప్రపంచానికి నాసర్ నిర్మాత మరియు చక్రవర్తి అని చెప్పాలి.

1948 లో ఇజ్రాయెల్‌తో పోరాటంలో అరబ్ ప్రపంచం పొందిన ఓటమే నాసర్ తలయెత్తడానికి కారణమైనది. 1953 లో ఈజిప్టు అధినేత అయినప్పటినుంచి ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా తట్టుకుని ఈ పని హేను సంవత్సరాల నుంచి ఆయన ఈజిప్టును తిరుగులేని నాయకుడుగా వున్నాడంటే మామూలు సైనికులకంటె ఆయనకు ఏదోవిశేషం వున్నదని అంగీకరిందక తప్పదు.

దైవశక్తిగల ఒక మధ్య తరగతి కుటుంబంలో గమాల్ అబ్దుల్ నాసర్ జన్మించాడు. సైనికుడుగా దేశానికి హెచ్చుసేవ చేయగలనని భావించిన నాసర్ సైన్యంలో చేరాడు. సైనికాధికారిగా అయిన విజయాలు తీసి, సామర్థ్యాన్ని ప్రదర్శించాడు.

1948 లో అరబ్ ప్రపంచం మధ్యలో అరబ్‌లు అవిశ్వాసికి వ్యతిరేకంగా ప్రజిపు వారు యూదీయ రాజ్యాన్ని స్థాపించినప్పుడు నాసర్ ఈజిప్టు సైన్యంలో మేజరుగా మాత్రమే వున్నాడు. ఇజ్రాయెల్‌పై అప్పుడు అరబ్ రాజ్యాలు చేసిన దాడిలో ఈజిప్టు సైనికుడుగా ఆయన పాల్గొనాడు. తీవ్రంగా గాయపడ్డాడు కూడా. అరబ్ రాజ్యాల దౌర్బల్యం ఎలనే అవి నాలుగైదు దేశాలు కలిసినా ఒక్క ఇజ్రాయెల్‌ను గెలవలేకపోయినవి ఆయన ఇప్పుడే గుర్తించాడు. మాతృదేశమైన ఈజిప్టును పటిష్ఠం చేయాలని. అరబ్ రాజ్యాలమధ్య సమైక్యం సాధించాలని ఆయన అప్పుడే నిశ్చయించుకున్నాడు ఉన్నత సైనికాధికారులలో అవినీతి, లంచగొండితనం వున్నందువల్లనే ఈజిప్షియన్ సైన్యం దుర్బలమైనదని, సైనికరంగమేగాక రాజకీయరంగం కూడా కలుషితమైనదని, దాన్ని తానే సరిచేయాలని ఆయన అనాడే నిశ్చయించుకున్నాడు.

ఇజ్రాయెల్‌తో యుద్ధం జరిగిన నాలుగు సంవత్సరాలకు — 1952 జూలైలో — శ్రీ నాసర్ ఆకస్మికంగా సైనిక విప్లవం జరిపి ఫారూక్ రాజుకాలికి ఉద్వాసనచెప్పారు అయితే విప్లవానికి తెరవెనుకు నాయకుడు నగీబ్; తెరవెనుక నాయకుడే నాసర్.

ఈ విప్లవం మూడు విధాల సమస్యమైనది అవినీతి వశులైన రాజకీయవేత్తల పాలనకు స్వస్తి జరిగింది. రాజరికం ఉద్వాసన అయింది. కొంతకాలానికి నగీబ్ స్థానే నాసర్ ప్రభుత్వాన్ని స్వీకరించాడు.

తాను సైనిక తంత్రంలో నేకాక, రాజనీతి తంత్రంలోను నిష్ణాతుడనని నాసర్ నిరూపించుకున్నాడు. ఈజిప్షియన్‌లు ఏమేమో కోరుతున్నారో ఆయన తెలుసుకొని. వాటిని ఆయన సాధించాడు ముఖ్యంగా భూసంస్కరణలు అమలు జరిపాడు. సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని సాధించాడు తన దేశానికి ఆయన ఏకైక సమర్థ, పరిపాలనను ప్రసాదించాడు.

1956 లో ఇజ్రాయెల్, ఫ్రాన్సు, బ్రిటన్‌లు సూయజ్‌పై దాడి చేసినప్పుడు ధైర్యంగా ఎదుర్కొనడంతో అరబ్ ప్రపంచంలోఆయన కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించాయి.

శ్రీ నెహ్రూ అంటే నాసర్‌కు భక్తిగౌరవాలు అధికం. ఆయన ప్రభావం నాసర్‌పై చాలా వరకు ఎరిందనడం వాస్తవం. ముఖ్యంగా నేటి జిప్సు నెస్సులర్, అలీన విధానాలు అనుసరించడానికి అది ముఖ్య కారణం.

ఇంకా 50 సంవత్సరాలైనా దాటని నాసర్ భవిష్యత్తు ఇప్పటి యుద్ధం పరిణామంపై ఆధారపడి వున్నదనడంలో సందేహం లేదు.

—టి

ఆల్జీరియా మిగ్‌లు రంగానికి తరలింపు

అల్జీర్స్, జూన్ 8— అల్జీరియన్ మిగ్ విమాన దళం ఒకటి యుద్ధ రంగానికి విన్న ఉదయమే తరలివెళ్ళినట్టు అల్జీరియన్ అధికార వార్తా సంస్థ తెలిపింది.

కోసిగిన్‌కు బౌమిడియన్ సందేశం

అల్జీర్స్, జూన్ 8— ప్రెసిడెంట్ హౌరీ బౌమిడియన్ నిన్న ఇక్కడ సోవియట్ దౌత్యప్రతినిధి నికితా సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌కు ఒక సందేశాన్ని అందజేశారు

ఈ సందేశం అతిముఖ్యమైనదిగా అల్జీరియా అధికార వార్తా సంస్థ చెప్పింది.

అయితే ఆ సందేశంలోని వివరాలు మాత్రం వెల్లడించలేదు.

సోవియట్ దౌత్య ప్రతినిధి శ్రీ వ్లాడిమీర్ దుబినిన్ ప్రెసిడెంట్ బౌమిడియన్ కార్యాలయానికి వెళ్ళి అయిన్ కలుసుకున్నారు.

ఇదిలా వుండగా అల్జీరియా వైమానిక దళానికిచెందిన సోవియట్ మిగ్ ఫైటర్ బాంబరు విమానాలు ఇజ్రాయెల్‌తో యుద్ధం చేయడానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు పంపబడినట్టు అల్జీరియా రేడియో ప్రకటించింది.

ప్రభుత్వ చిహ్నం నుంచి 'సత్యమేవ జయతే' తొలగింపు

మద్రాసు ప్రభుత్వం చర్యను కేంద్రం పరిశీలిస్తున్నట్టు

లోకసభలో శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8— దేశనాగరికతలో వున్న ప్రభుత్వ చిహ్నంనుంచి "సత్యమేవ జయతే"ను తొలగించి దాని స్థానే తమిళ పదాన్ని మద్రాసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం గురించి ప్రభుత్వం దృష్టికి వచ్చినట్టు హోంమంత్రి శ్రీ చవాన్ నిన్న లోకసభలో తెలియజేశారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు శ్రీ చవాన్ శ్రీ ఏ. ఆర్. అహర్వార్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

(8 వ కాలం తరువాయి)

ఈ శోకోద్యమం యూదుల దేవాలయాలన్నిటిలోకి పవిత్రమైనది.

ఇజ్రాయెల్ రక్షణ బలాలు నేడు జెరూసలెంను విముక్తి చేశాయి. ఇజ్రాయెల్ రాజధాని నగరాన్ని మళ్ళీ సమైక్యం చేశామని ఆయన అన్నారు.

"మనకు అన్నిటి కంటే పవిత్రమైన ఈ దేవాలయానికి మనం తిరిగి వచ్చాము. ఇక ఇక్కడినుంచి తిరిగి వెళ్ళేది లేదని జనరల్ దయాన్ అన్నారు.

తన సైనిక దళాలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పుడు జనరల్ దయాన్ ఎంతో నిర్భరంగా ఉన్నాడు. సైనికులు మాత్రం ఉద్వేగంతో ఉప్పొంగిపోతున్నారు.

మన పొలిగు అంబులకు ఇప్పటికీ మనం శాంతి హస్తాన్ని చాస్తున్నాము" అని జనరల్ దయాన్ అన్నారు.

"జెరూసలెంను తిరిగి పదలివెళ్ళబోము"

ఇజ్రాయెల్ రక్షణమంత్రి ప్రకటన

జెరూసలం, జూన్ 8—

"రెండు భాగాలుగా చీల్చబడిన ఇజ్రాయెల్ రాజధాని నగరం జెరూసలెంను తిరిగి సమైక్యం చేశామని పవిత్ర దేవాలయాలు గల ఈ నగరానికి వచ్చింది తిరిగి వెళ్ళి పోడానికి కాదని" ఇజ్రాయెల్ రక్షణమంత్రి జనరల్ మోషేదయాన్ ప్రకటించాడు

ఇజ్రాయెల్ సైన్యం సునాయాసంగా సూయజ్ కాలువను చేరగలదని అయితే అది తమ అభిమతంకాదని జనరల్ దయాన్ అన్నారు.

అంతర్జాతీయ సమస్యలతో తలదూర్చడం తమకు ఇష్టంలేదని ఆయన అన్నారు.

టీరాన్ జలసంధిలో నౌకాస్వేచ్ఛ ఉండాలనేదే ఇజ్రాయెల్ సమస్య అని ఆయన అన్నారు.

ఈ యుద్ధానికి సంబంధించిన రాజకీయ భద్రతా లక్ష్యాలను సాధించగలిగినట్టు ఏకనేత్రుడైన ఈ జనరల్ చెప్పాడు.

ఇక్కడ జరిగిన ఒక వక్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రస్తుత యుద్ధానికి దారితీసిన పరిస్థితులు ఇనావృతం కాకుండా వుండే పర్యంతపై ఇప్పుడు ఇజ్రాయెల్ తన శక్తి యుక్తులను కేంద్రీకరించాలని ఆయన అన్నారు.

తాను జయించిన అరబ్బు భూభాగాలను ఇజ్రాయెల్ తన స్వాధీనంలోనే ఉంచుకుంటుందా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ఆయన నిరాకరించాడు.

1956 నాటికంటె సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఈ సారి పూర్తిగా నష్టపోయి అయిందని జనరల్ దయాన్ అన్నారు.

1956లో తాను నాయకత్వం వహించిన ఇజ్రాయెల్ సైన్యంమందిదేనికాని 1967లో ఇజ్రాయెల్ సైన్యం ఏ దృష్టితో చూసినా దుర్నిరీక్షణీయమైనదని ఆయన అన్నాడు.

ఇజ్రాయెల్ వైమానిక బలాన్ని జనరల్ దయాన్ ప్రత్యేకంగా అభినందించాడు. అది చక్రంకాదని "వజ్రాయుధ్ధ బాణ" అని ఆయన అన్నాడు. దానిని ఎంత ప్రశంసించినా తక్కువేనని ఆయన అన్నాడు.

ఈజిప్షియన్‌లు 1956 లో కంటే బాగా యుద్ధంచేసినా, యుద్ధం పారంభమైన తొలి పదియలోనే తమ వైమానిక బలాన్ని కోల్పోవడం వారి పెద్ద బలహీనతని జనరల్ దయాన్ అన్నాడు. అదే సమయంలో ఇజ్రాయెల్ వైమానికదళం విజయాలలో అవ్యవహారంగా నాట్యమాడిందని ఆయన అన్నాడు.

"నాసర్ కాగితపు పులి అని" మేము ఋజువు చేశామని ఆయన అన్నాడు.

వాస్తవమేమంటే ఈజిప్టు యుద్ధం ప్రారంభించిందని ఇజ్రాయెల్ అందుకు సమాధానం చెప్పిందని ఆయన అన్నాడు.

జోర్డానీయులు, సిరియన్లు ఈ యుద్ధంలో జోక్యం చేసుకోకుండా ఉన్నట్లయితే అదే కాలంలో ఇజ్రాయెల్ చర్యతీసుకొని ఉండేది కాదని ఆయన అన్నాడు.

అరబ్బులపై మెరపుదాడి సాగించి నేడు విజయసంపదలను అందుకుంటున్న జనరల్ దయాన్ 1956 సినాయ్ యుద్ధంలో కూడా ఇజ్రాయెల్ సేనలకు నాయకత్వం వహించాడు.

జెరూసలెంలో శోకకృత్యం ప్రకటన నిలుచొని మాటాడుతూ "ఈ నాటి ఇక్కడికి వచ్చింది తిరిగి వెళ్ళడానికి కాదని" అన్నాడు.

జెరూసలెం అవస

ఇజ్రాయెల్ సేనలచేత జెరూసలెం వెళ్ళిన వ్యక్తిగా విలేకరుల సమావేశాన్ని బట్టి ఈ పురాతన నగరం పూర్తిగా ఖాళీ చేయబడింది అని తెలుస్తున్నది. యుద్ధానికి పూర్వం ఇక్కడ 60 వేలమంది ప్రజలు నివసించేవారు.

గృహాల కిటికీలనుంచి తెల్లజండాలు ఎగురుతున్నాయి. అన్నం తింటూ తింటూ వదలివెళ్ళిన పాత్రలు, వాయ్యిమీద ఉడుకుతున్న కుండలు కనిపించాయి.

డ్రైవరు లైసెన్సులు, గుర్తుకార్డులు, తాళపుచెవి గుత్తులు, వస్త్రాలు బజారులలో పారవేసి ఉన్నాయి.

గత మూడు రోజులుగా నగరంలో ప్రేలుళ్ళు సంభవిస్తున్నప్పటికి క్రిస్టియన్ పవిత్ర స్థలాలుమాత్రం. ముస్లిం పవిత్రస్థలాలకుగాని ఎటువంటి నష్టం సంభవించలేదు. వీటిని ఇజ్రాయెల్ సైనికులు కావలాకాస్తున్నారు.

ఒమర్ మసీదు, దోమ్‌లోకి సీనియర్ ఇజ్రాయెల్ అధికారులు కూడా వెళ్ళడానికి వీలులేదు. జెరూసలెంను ఆధీనంచేసే అవరోధాన్ని తొలగించినప్పటికి పాత జన్నీలోకి కొద్దిమంది ఇజ్రాయెల్ పౌరులను మాత్రమే ఆర్మీ పోలీసులు అనుమతించుతున్నారు

ఇజ్రాయెల్ రక్షణ మంత్రి జనరల్ మోషే దయాన్ కొత్తగా ఎటుబడిన జెరూసలెం పాతనగరంలోని పురాతన శోకకుడ్యపు దాయలో నిలుచొని "ఈ సమయంలో మనం శాంతి హస్తాన్ని చాస్తున్నామని" ప్రకటించాడు.

"మనం ఇక్కడికి వచ్చింది తిరిగి పోవడానికి ఎంతమాత్రంకాదని" ఆయన అన్నాడు.

ఇజ్రాయెల్ టాంకులు, పదాతిదళాలు పురాతనకుడ్యాలతో రక్షింపబడుతున్న జెరూసలెం పట్టణాన్ని జోర్డాని నుంచి వశపరచుకున్న తరువాత జనరల్ దయాన్ పై ప్రకటన చేశాడు. ఈ పురాతన నగరంలో అనేక పవిత్ర స్థానాలు ఉన్నాయి. పవిత్రమైన సమాధులు దర్శ

అకాబా సింధుశాఖ దిగ్బంధం ఇజ్రాయెల్ చే విచ్ఛేదం

షరమ్‌ఎల్ షేక్ పతనం

టెల్‌అవీవ్, జూన్ 7— షరమ్ ఎల్ షేక్ ఇజ్రాయెల్ సేనల కైవసం కావడంతో అకాబా సింధుశాఖ దిగ్బంధాన్ని బలప్రయోగం ద్వారా తొలగించడం గా ఇక్కడి పరిణామం వ్యాఖ్యానిస్తున్నారు.

శనివారం నెం 2వ తేదీన అకాబా సింధుశాఖ దిగ్బంధాన్ని ఈజిప్ట్ ప్రకటించినది.

షరమ్ ఎల్ షేక్‌లోని ఈజిప్టు సేనలను ఉపసంహరించి, సినాయ్ ఎడారిలో తిరిగి సమీకరించినట్టు ఈజిప్టు అధికారపూర్వకంగా ప్రకటించినది.

ఈజిప్టు సేనలు ఇజ్రాయెల్ దాడిని ఎదుర్కొనడంలో ప్రథమ రక్షణశ్రేణి పనిలపైనది. అయితే ద్వితీయ రక్షణ శ్రేణి ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నారు.

ఇజ్రాయెల్ విమాన బలాధిక్యత యుద్ధరంగంలో బలాబలాలను తారుమారు చేసినది.

ఇజ్రాయెల్ సేనలు సూయజ్ కాల్వకు 20 మైళ్ళ దూరంలో మాత్రమే వున్నాయి.

పెరూసలెం వరకు కూడా యుద్ధంలో అత్యంత ప్రధానమైనది, ఈ నగరాన్ని లోగడ జోర్డాన్ ఇజ్రాయెల్‌కు చెందిన రెండుభాగాల కింద విభజించడం జరిగినది.

వాయవ్య జోర్డాన్‌లోని నబ్లస్ వరకు మరకం కూడా ముఖ్యమైన సంఘటనగా పరిగణిస్తున్నారు.

సినాయ్ ఎడారిలో ఇజ్రాయెల్ సేనలు 3మైళ్ళదూరం వెచ్చుకొని పోయాయి.

సోవియెట్‌పై అసంతృప్తి

అరబ్ దేశాలకు సత్వరంగా సహాయం అందజేయడంలో సోవియెట్ వైఖరిపై నట్టు పరిశీలకులంటున్నారు. ఈమేరకు అరబ్ ప్రపంచంలో అసంతృప్తి వున్నది.

ఇజ్రాయెల్‌కు అమెరికా, బ్రిటన్‌లు సైనికంగా కూడా ప్రత్యక్షంగా సహాయం చేస్తున్నట్టు రష్యా ప్రతికార చర్య గా కొనలేకపోయినట్టు కయిరో భావిస్తున్నది.

సూయజ్ కాల్వపై నేటి ఉదయం జరిగిన విమాన యుద్ధంలో ఎనిమిది ఇజ్రాయెల్ విమానాలను కూల్చివేసినట్టు అరబ్ కమాండ్ ప్రకటించినది.

తారుమారయిన యుద్ధగతితో పెక్కుమంది ఈజిప్షియన్లు భ్రష్టాంతులయ్యారు.

"అగ్రరాజ్యాల సమర్థన లేకుండా ఇజ్రాయెల్ ఇంతటి విజయాన్ని సాధించడం కల్ల" అని ఈజిప్టులో సామాన్యుల అంచనా.

పశ్చిమ ఆసియాలో పోరు విరమణ

వెంటనే అమలు జరపాలని భద్రతా సంఘం తీర్మానం

న్యూయార్క్, జూన్ 7

పశ్చిమ ఆసియాలో యుద్ధ విరమణ భారత కాలమానం ప్రకారం నేటి అర్ధరాత్రి 1-30 గంటల నుంచి అమలులోకి రావాలని భద్రతా సంఘం కోరింది.

రష్యా ప్రతిపాదించిన ఈతీర్మానంపై ఓటింగ్ జరిగింది. దీన్ని భద్రతా సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

యుద్ధ విరమణను భద్రతాసంఘం కోరడం 24 గంటలలోను ఇది రెండవసారి.

పశ్చిమ ఆసియా దేశాలకు బ్రిటిష్ ఆయుధాల సరఫరా

కామన్స్ సభలో జార్జి బ్రౌన్ వివరణ

లండన్, జూన్ 7— "ప్రస్తుత పరిస్థితులలో మధ్య ప్రాచ్య దేశాలకు తయారాల సరఫరాను బ్రిటన్ ఏక పక్షంగా నిలిపివేయడం దాదాపు క్లిష్టమని విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ నేడు కామన్స్ సభలో చెప్పారు.

బ్రౌన్ ఇంకా ఇలా అన్నాడు:

"పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదని నన్నను హెచ్చరిస్తున్నారు. రక్షణ సంబంధ సమాధానం రాలేదు. మధ్యప్రాచ్య దేశాలకు అమెరికా ఆయుధ సరఫరాను నిలిపివేయలేదు.

"ఈ పరిస్థితులలో మధ్య ప్రాచ్య దేశాలకు ఆయుధ సరఫరా నిలిపివేస్తూనైనా కొన్ని నిర్ణయాన్ని అమలు జరపడం కష్టం.

అరబ్ దేశాలకు బ్రౌన్ విజ్ఞప్తి

యుద్ధ విరమణకు భద్రతాసంఘం చేసిన తీర్మానాలు సత్వరమే అమలుజరపవలసినదిగా అరబ్ దేశాలకు ప్రధానంగా అరబ్ రిపబ్లిక్‌కు బ్రౌన్ విజ్ఞప్తి చేశారు.

"అది వారికేమంచిది. అన్ని రంగాలలో ఇజ్రాయెల్ పురోగమిస్తున్నట్టు వార్తలు అందుతున్నాయి" అని బ్రౌన్ అన్నాడు.

అరబ్ రిపబ్లిక్‌తో సూడాన్ రక్షణ సంధి

బెరూట్, జూన్ 7— అరబ్ రిపబ్లిక్‌తో రక్షణ ఒప్పందం చేసుకొనడానికి సూడాన్ ప్రభుత్వం నిశ్చయించుకున్నట్టు కయిరో రేడియో తెలియజేసింది.

బ్రిటిష్, అమెరికా విమానాలకు ఖార్టూమ్ విమానాశ్రయాన్ని మూసివేయాలని కూడా సూడాన్ నిర్ణయించినట్టు ఆ రేడియో పేర్కొనింది.

గాజాలో భారత సేనల నష్టాలు

ఇంకా 19 మంది జాడ తెలియని స్థితి

న్యూయార్క్, జూన్ 7— గాజా ప్రాంతంలో వున్న సమితి అత్యవసర దళంలోని భారతీయులలో 19 మంది జాడ తెలియడంలేదని నేడిక్కడకు అందినతాజా సమాచారం వల్ల తెలియవస్తోంది.

ఆ ప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన దాడులలో తొమ్మిదిమంది భారతీయులు మరణించినట్టు ఇంతకు ముందే ప్రకటించారు.

ప్రెసిడెంట్ నాసర్‌కు చౌఎన్-లై సందేశం

కయిరో, జూన్ 7— ఇజ్రాయెల్‌లో జరుగుతున్న పోరాటంలో అరబ్ ప్రజలతో తమ సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ ప్రెసిడెంట్ నాసర్‌కు చైనా ప్రధాని చౌఎన్-లై ఒక సందేశం పంపారు.

అమెరికా సామ్రాజ్యవాదుల పన్నుగడతో జరుపుతున్న ఇజ్రాయెల్ దుర్రాక్రమణను ప్రతిఘటించడంలో అరబ్ ప్రజలకు చైనా ప్రభుత్వం ప్రజల పూర్తి మద్దతు లభించగలదని ఆ సందేశంలో చౌఎన్-లై పేర్కొన్నారు.

ఇజ్రాయెల్‌పై రష్యా ఆరోపణ

ఎర్రమ అసియాలో యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని రష్యా నేడు ఇజ్రాయెల్‌పై ఆరోపణ చేసినది. యుద్ధ విరమణ చేయవలసినదిగా సమితి చేసిన విజ్ఞప్తి అమలుకు తర్క నైకొనాలని అత్యవసరంగా ఏర్పాటుచేసిన భద్రతా సంఘం సమావేశంలో రష్యా కోరినది.

ఇజ్రాయెల్ యుద్ధ విరమణ విజ్ఞప్తిని ఉల్లంఘించినదని ఆరోపించడానికి రష్యా ప్రయత్నిస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.

రష్యా వైఖరిపై కయిరో విస్మయం

భద్రతాసంఘంలో రష్యా ప్రతిపాదిత గైకొన్న వైఖరివల్ల కయిరో పరిశీలకులు విస్మయం ప్రకటించారు.

పశ్చిమ ఆసియాపై జాన్సన్ సంప్రతింపులు

ఎర్రమ అసియా పరిస్థితిపై ప్రెసిడెంట్ జాన్సన్ నేడు కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు జరిపారు.

యుద్ధ విరమణ ఒప్పందంపై సంప్రతింపులు జోర్డాన్ సంసిద్ధతను ప్రకటించడం గురించి ఇతర అరబ్ రాజ్యాలు కూడా ఇంతకు ముందుకు వ్యక్తపరచిన వైఖరిలో యుద్ధ విరమణ అమలుకు అమెరికన్ దౌత్యోద్యోగులు పథకాన్ని రూపొందించారు.

జోర్డాన్ ప్రతిపాదన విన్న సమితి తీర్మానానికి ముందుగానే అందినది.

ఇజ్రాయెల్‌కు మాస్కో హెచ్చరిక

ఎర్రమ అసియా యుద్ధంలో వెంటనే కాల్పులను పరిమితంచకపోయిన పక్షంలో ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొనగలమని నేడు రష్యా హెచ్చరించినది.

డిగోల్-కోసిగిన్ చర్చలు

ఎర్రమ అసియా సంక్షోభాన్ని గురించి ప్రెసిడెంట్ డిగోల్, రష్యా ప్రధాని కోసిగిన్ ఎడతెగకుండా సందేశాలు పెట్టుకొని పరస్పరం అభిప్రాయాలను తెలుపుకొంటున్నారు

కడచిన సంవత్సరం పారిస్ మాస్కోల మధ్య ఏర్పాటు చేసిన "గ్రీన్ లైన్ టెలిఫోన్" ద్వారా ఉభయులు చర్చలు జరుపుతున్నారు.

సమర రంగం వార్తావళి

జోర్డాన్‌లో విశాల ప్రాంతాలను ఆక్రమించుకొన్నట్టు ఇజ్రాయెల్ ప్రకటించినది.

* * *

అరాబా సింధు శాఖనుంచి తిరిగి నౌకలు రాకపోకలను ప్రారంభించినట్టు ఇజ్రాయెల్ వెల్లడించినది. షరమ్ ఎల్ షేక్ ఆక్రమణతో ఈ కార్య సాధ్యపడినది.

* * *

ఈజిప్టు విమానదళం తీవ్రంగా దెబ్బతిన్నది. సినాయ్ ఎడారిలో ఇజ్రాయెల్ సేనల పురోగమనంలో ఈజిప్టు రక్షణ వ్యూహం చిన్నాభిన్నమైనట్టు టెల్‌అవీవ్ అంచనా.

* * *

సూయజ్ కాల్వ వరకు తమ సేనలు అప్రతిహత పురోగమన వార్తకోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నది.

* * *

సైనాయ్ ఎడారిలో పెద్ద సంఖ్యలో ఈజిప్టు టాంకులు ధ్వంసమై పడివున్నట్టు వార్తలు సూచిస్తున్నాయి.

* * *

గుర్తుతెలియని విమానాలు ఇజ్రాయెల్ పక్షాన దాడులలో పాల్గొంటున్నట్టు అరబ్ దేశాలు ఆరోపించాయి.

* * *

జోర్డాన్ రక్షణ శ్రేణి చిన్నాభిన్నమైనట్టు ఇజ్రాయెల్ ప్రకటించినది.

సైనాయ్ ఎడారిలో టాంకుల భీకర పోరాటం చెలరేగినది.

కయిరోలోని అమెరికా విలేకరులు

స్వదేశం వెళ్ళవలసిందిగా అరబ్ రిపబ్లిక్ ఆదేశం

కయిరో, జూన్ 7— ఇజ్రాయెల్‌కు అమెరికా బలపడుతున్న కారణంగా అమెరికన్ విలేకరులు వెంటనే తమదేశం విడిచి వెళ్ళిపోవలసిందిగా కయిరో అధికారిక్యాన్ ఆదేశించింది.

బ్రిటిష్ అధికారులు నగరం లోనే వుండడానికి ఇప్పటి వరకు సన్నాహాలు జరపడం లేదు. బ్రిటిష్ జర్నలిస్టులు స్వేచ్ఛగా పని చేసుకొంటున్నారు.

ఆరబ్ దేశాలు వెనుకంజ వేయడానికి కారణం?

దెమాస్కస్, జూన్ 7— ఎర్రమ అసియా యుద్ధంలో అరబ్ దేశాలు ముందుగా దాడిని ప్రారంభించకపోవడంతో ఎంతో మూల్యాన్ని చెల్లించవలసి వచ్చినట్టు సిరియా విదేశాంగ మంత్రి డాక్టర్ ఇబ్రహీం మఖోస్ అన్నాడు.

"మేము ముందుగా దాడిని ప్రారంభించి వున్నపక్షంలో ఇజ్రాయెల్‌ను సర్వనాశనం చేసి వుండేవారం. మొత్తం యుద్ధ తర్కలు ఒకే రోజులో ముగిసి వుండేవి" అని ఆయన అన్నారు.

అరబ్ ప్రపంచంలోని అన్ని విమానాశ్రయాలపై ఒక్కపెట్టున ఇజ్రాయెల్ విమానాలు దాడిచేయడం విస్మయం కలిగించినట్టు ఆయన అంగీకరించారు.

"మనవాళ్ళ వద్ద, శాంతివల్ల మాకున్న ప్రగాఢ ప్రేమ దృష్ట్యా ముందుగా మేము యుద్ధాన్ని ప్రారంభించలేదు. ముందు యుద్ధాన్ని మేము ప్రారంభించబోమని యిచ్చిన వాగ్దానాన్ని పాటించాము" అని ఆయన అన్నారు.

నాటో చేతులలో యూదులు అనుభవించిన యమయాతనలకంటె పాలస్తీనా అరబ్బులు కష్టాలను అనుభవిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

"వారు నెలకి ఒక దాలడంరావులో జీవిస్తున్నారు" అని ఆయన అన్నారు.

ఈ మొత్తాన్ని కూడా తగ్గించాలని అంటున్న అమెరికా "వియత్నాంలో ఒక్క వియత్కాంగ్‌ను చంపడానికి 30 000 డాలర్ల వ్యయవవుతున్నది" అని అన్నారు.

హిమాలయ ప్రదేశ్‌లోని అగ్రశ్రేణి స్థావరాలను పరిశీలించడానికి వెళ్ళినప్పుడు సాయుధదళాల అధిపతి జనరల్ కుమారమంగళం కొంతదూరం కంచరగాడిదపై పయనించవలసి వచ్చింది

సూయజ్‌కు 25 మైళ్ళలో ఇజ్రాయెల్ సేనలు

టెల్‌అవీవ్, జూన్ 7— ఇజ్రాయెల్ దళాలు సూయజ్ కాల్వకు 25 మైళ్ళ దూరం వరకు పురోగమించాయి.

ఇజ్రాయెల్ సేనలు సైనాయ్ ఎడారిగుండా అప్రతిహతంగా ముందుకు పోతున్నాయి.

జోర్డాన్ రంగంలో కూడా ప్రతిఘటన ఆగిపోయినదని, చెదురుమదురుగా మాత్రమే వున్నదని ఇజ్రాయెల్ ప్రకటించినది.

త్రిముఖ దాడిని ఇజ్రాయెల్ సేనలు కొనసాగిస్తున్నాయి. సూయజ్ కాల్వ పైనగల కీలక పట్టణాలైన క్వాంటరా, ఇస్మాయిలియా, పోర్టుసేకిలం వైపుగా ఇజ్రాయెల్ సేనలు సాగిపోతున్నాయి.

సూయజ్ కాల్వకు 21మైళ్ళ దూరంలోవున్న రోమన్ పట్టణాన్ని టెల్‌అవీవ్ సేనలు వశపరచుకున్నాయి.

సిరియాపై ఇజ్రాయెల్ విమాన దాడులు కొనసాగినవి.

సైనాయ్ ఎడారిలో భీషణ యుద్ధం

ఆరబ్ రిపబ్లిక్-ఇజ్రాయెల్ దళాలమధ్య సంకుల సమరం

బెరూట్, జూన్ 8—

సమితి యుద్ధ విరమణకు విజ్ఞప్తి చేసినప్పటికి భారతీయ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1-30 గంటలకు కూడా అరబ్-ఇజ్రాయెల్ దళాల మధ్య భీషణ సమరం కొనసాగుతున్నది.

యుద్ధం ప్రారంభమైన ఇది నాల్గవ రోజు జోర్డాన్ రంగంలో నేటి ఉదయం కూడా తీవ్ర యుద్ధం జరిగినది. కొన్ని సందర్భాలలో దాహోహి యుద్ధం కూడా జరిగినట్టు వార్తలు వచ్చాయి.

ఇజ్రాయెల్ విమాన బలాధిక్యత వలన తీవ్ర ప్రతిఘటన అనంతరం జోర్డాన్ సేనలు వెనుకంజ వేసినవి.

జోర్డాన్ సైనికులు సాహసోపేతంగా యుద్ధం చేస్తున్నారు.

దేశంకోసం, భగవంతుని కోసం మృత్యువును కూడా లక్ష్యపెట్టకుండా జోర్డాన్ సైనికులు పోరాడుతున్నారు.

నేటి మధ్యాహ్నం నుంచి జోర్డాన్ సేనలకు, ఇజ్రాయెల్ సేనలకు మధ్య యుద్ధవిరమణ జరిగినట్టు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి సమితి అధికారులకు తెలిపాను.

జోర్డాన్ రంగంలో యుద్ధం ఆగిపోయినట్టు ఇజ్రాయెలీ వార్తాపత్రికలు ప్రకటించాయి.

రాకెట్లతో ఈజిప్టు విమానదాడి

తీరప్రాంతం నుంచైనా సరే ఎడారిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన ఇజ్రాయెల్ కవచ శకట దళంపై ఈజిప్టు విమానాలు రాకెట్లతో దాడిచేసి వాటి పురోగమనాన్ని నిలిపివేసినట్టు బ్యూరో అరబ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించినది.

తీరప్రాంతం నుంచి సైనాయ్ ఎడారిలోని ఈజిప్ట్ దళాల వెనుక భాగానికి చేరడానికి ఇజ్రాయెల్ దళాలు ప్రయత్నించినవి.

గాజాలోని రఫాహ్‌వద్ద ఈజిప్టు సేనలు ఇంకా ప్రతిఘటనను కొనసాగిస్తున్నాయి.

సైనాయ్ ఎడారిలోని ఈజిప్టు దళాలపై దాడి చేయడానికి వస్తున్న ఇజ్రాయెల్ విమానాలను ఈజిప్టు విమానాలు అటకాయించాయి.

సమితి విజ్ఞప్తికి కువైట్ తిరస్కృతి

భద్రతాసంఘం విజ్ఞప్తిని కువైట్ తిరస్కరించినది.

ఈ విషయం సమితి ప్రధాని కార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేశారు.

అమెరికా, బ్రిటన్‌లకు అన్ని ఎగుమతులపై అల్జీరియా నిషేధం

అల్జీర్స్, జూన్ 8— అమెరికా, బ్రిటన్‌లకు అన్ని ఎగుమతులను నిషేధిస్తూ అల్జీరియా విన్న ప్రకటించింది

యుద్ధ విరమణ సాధనకు ఫ్రాన్సు యత్నం

పారిస్, జూన్ 8— భద్రతా సంఘం ఆదేశం మేరకు యుద్ధ విరమణ సాధనకు ప్రయత్నించాలని పశ్చిమఆసియా యుద్ధంలో భాగస్వాములైన అన్ని దేశాలకు ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి నేడు విజ్ఞప్తి చేశారు.

లీడ్సులో మొదటి టెస్టు ప్రారంభం

ఇంగ్లండు జట్టుచే వికెట్ నష్టానికి 73 పరుగులు

లీడ్స్, జూన్ 8— ఇండియా, ఇంగ్లండ్‌ల మధ్య నేడిక్కడ ప్రారంభమైన మొదటి క్రికెట్ టెస్టు పోటీలో లంచ్ సమయానికి ఇంగ్లండ్ జట్టు వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది.

ఇంగ్లండ్ తరపున ఎడ్రిచ్, బాయ్‌కాట్‌లు బ్యాటింగ్ ప్రారంభించగా, భారతీయ మీడియమ్ పేస్ బౌలర్స్ సూరి, గుహలు బౌలింగ్ ప్రారంభించారు.

రెండు సంవత్సరాల క్రితం లీడ్స్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు పోటీలో 310 పరుగులు చేసి బౌలింగ్ ఎడ్రిచ్ నేడు ఒక్క పరుగుకే బౌటయినాడు.

మరొక ఓపెనర్ బాయ్‌కాట్ తో జరిగిన సమయానికి 25 పరుగులు మాత్రమే చేశారు.

ఎడ్రిచ్ బౌట్ కాగానే వచ్చిన కెన్ బ్యారింగ్టన్ 40 పరుగులుచేసి బౌటయ్యాడు.

లెగ్‌స్పిన్నర్ చంద్రశేఖర్ ప్రభావవంతంగా బౌలింగ్ చేశారు. చంద్రశేఖర్ తరువాత నాల్గు మెయిడన్ ఓవర్లు చేశారు.

షేక్ అబ్దుల్లా ఢిల్లీరాక

న్యూఢిల్లీ, జూన్ 8— షేక్ అబ్దుల్లా దుబాయి నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు. ఆయనతోపాటు ఆయన భార్య, కుమార్తెలుకూడా వచ్చారు.

షేక్ అబ్దుల్లాను కొత్తగా కెనాల్ నుంచి రైలులో మధ్రాసు రీయాలివచ్చారు.

చికిత్స నిమిత్తం ఆయనను ఢిల్లీ తీసుకొని వచ్చారు.

ఇజ్రాయెల్ బ్రిగేడ్ చక్రబంధం

కయిరో, జూన్ 7—

ఇజ్రాయెల్ బ్రిగేడ్‌ను ఈజిప్టు దళాలు చక్రబంధంలో వుంచినట్టు "వాయిస్ ఆఫ్ పాలస్తీనా" రేడియో ప్రకటించినది.

ఈ రేడియో పాలస్తీనా విముక్తి సంస్థకు చెందినది.

ఈజిప్టు దళాలు తిరోగమిస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రకటన

టెల్‌అవీవ్, జూన్ 8 — ఈజిప్షియన్ దళాలు విస్తృతంగా సూయజ్ కాలువగుండా తప్పించుకొని పారిపోయే ప్రయత్నంలో నేడు పశ్చిమ సినాయ్‌లోని ఇజ్రాయెలీ సైన్యంపై ఎదురుదెబ్బకు తలపడినట్టు ఇజ్రాయెలీ ప్రతినిధి ప్రకటించారు.

సూయజ్ కాల్వకు చూడువ 50 మైళ్ళ దూరంలో మిట్లాకమాదుకు, దిర్‌గదగిపాదు మధ్య ప్రాంతంలో ఈజిప్టు సైనికులు టాంకులతోను, విమానాలతోను దాడి చేశారు.

కాలువ దక్షిణపు ఒడ్డునగల పోర్ట్ సేయిద్ రేవును చేరడానికి వెనుకకు పారిపోయే దాటికోసం ఈ దాడి ఉద్దేశించినట్టు ఆ ప్రతినిధి వెల్లడించారు.

నేటి ఉదయం పోరాటం కొనసాగుతూనే వున్నట్టు ఇజ్రాయెలీ వైమానికదళం మూడు ఈజిప్టు యుద్ధ విమానాలను తెలుపు మిగ్ 17, ఒకటి మిగ్ 19 పడగొట్టినట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

దిర్ గదగిపా ప్రాంతంలో ఇజ్రాయెల్ దళాలు, ఈజిప్షియన్ బ్రిగేడ్‌కు జరిగిన సమరంలో దాదాపు 100 ఈజిప్టు టాంకులను ధ్వంసంచేసినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

ఇంతవరకు ధ్వంసమైన ఈజిప్టుటాంకులు 250 వరకు వుంటాయని ఇజ్రాయెల్ అధికారులు అంచనా వేశారు.

గత సోమవారం యుద్ధం ప్రారంభం కావడానికి ముందు సినాయ్‌లోగల ఈజిప్షియన్ సాయుధశకటాలలో ఇవి మూడింట రెండువంతులు వుండేవట.

అల్జీరియాకు మొరాకో నిరసన

రాబాత్, జూన్ 8— మొరాకో, లిబియాలలో అమెరికా స్థావరాలపై దాడి చేయడం సిరియా గా దేశాల వర్కర్లను అల్జీర్సు రేడియో రెచ్చగొట్టడాన్ని తమ అంతరంగిక వ్యవహారాలలో అల్జీరియా జోక్యం కల్పించుకోవడంగా మొరాకో రేడియో విన్న ప్రకటించింది.

మధ్య ప్రాచ్యంలో శాంతి పునరుద్ధరణ

అమెరికా కృషి చేయగలదని జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 8—మధ్య ప్రాచ్యంలో శాంతి పునరుద్ధరణలో అమెరికా కృషిని పనస్వయపరచడానికి తనకు ఇన్నుతాధికార బృందాన్ని నెలకొల్పుతోన్నట్టు ప్రెసిడెంట్ జాన్సన్ విన్న ఇక్కడ ప్రకటించాడు.

అమెరికా, రష్యాలపై చైనా ఆరోపణలు

పీకింగ్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను బెదిరిస్తున్నవట

హాంకాంగ్, జూన్ 8— స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటిస్తానని, చైనాకు వ్యతిరేకంగా "ఇండియా అభివృద్ధి కరోధకులతో" కలిసి సమాధ్య ఏర్పరచినట్టు రష్యా, అమెరికాలు పాకిస్తాన్‌పై నిజానా భయానక క్షుద్ర పాగిస్తున్నవని చైనా మొన్న ఆరోపించింది.

అసియాలో చైనా వ్యతిరేక వలయాన్ని సృష్టించడానికి అమెరికా రష్యాలు చేస్తున్నకుట్రలో ఒక భాగంగా పీపుల్స్ రిపబ్లిక్‌లో ఒక బ్యాంకులో విధ్వంసం జరిగినట్టు న్యూచైనా వార్తా సంస్థ తెలియజేసింది.

ఇజ్రాయెల్‌కు భారత ప్రభుత్వం తీవ్ర నిరసన

మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని టెల్‌అవీవ్‌కు స్పష్టీకరణ

పశ్చిమ ఆసియా పరిస్థితులపై లోకసభలో శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8—

గాజాలోని సమితి శాంతి దళంలోని భారతీయ సైనికులపై దాడి జరిపినందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిరసన తెలియజేసింది

విదేశాంగమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఎర్రమ ఆసియా పరిస్థితిపై లోకసభలో ప్రకటనచేస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

సమితి సిఫారసువల్ల ఇజ్రాయెల్ అధికారుల విజ్ఞప్తిని భారత ప్రభుత్వం నిరసనలేఖలో ఇండోనేషియాకు తెలియజేసినదని కూడా ఆయన చెప్పారు.

భారతీయ సిబ్బందిపై అమానుష దాడులకు వ్యక్తి చెప్పవలసిందిగా ఇజ్రాయెల్‌ను భారత ప్రభుత్వం కోరినదని కూడా ఆయన చెప్పారు.

మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించవలసినదిగా కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరింది.

అవసరమైతే అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం ఏదైన చర్య తీసుకొనగలదని కూడా శ్రీ చాగ్లా చెప్పారు.

గాజానుంచి భారతీయ దళాలు స్వదేశం రావడానికి కృషి చేయవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కోరుతూ భారత ప్రభుత్వం ఒకలేఖ వ్రాసినదని కూడా ఆయన అన్నారు.

మన సేనల భద్రతను భారతప్రభుత్వం, బహుళజాతి సమితి కాయంత్రులు కృషిచేయగలరని శ్రీ చాగ్లా సభవారికి హామీఇచ్చారు.

భారత ప్రభుత్వం ఆశాభావం

యుద్ధవిరమణకు భద్రతాసంఘం చేసిన విజ్ఞప్తిని పశ్చిమ ఆసియా సంక్షోభంలో సంబంధం కల దేశాలన్నీ అంగీకరించగలవని భారత ప్రభుత్వం ఆశిస్తున్నట్టు శ్రీ చాగ్లా చెప్పారు.

ఈజిప్టు దళాలు తిరోగమిస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రకటన

టెల్‌అవీవ్, జూన్ 8 — ఈజిప్షియన్ దళాలు విస్తృతంగా సూయజ్ కాలువగుండా తప్పించుకొని పారిపోయే ప్రయత్నంలో నేడు పశ్చిమ సినాయ్‌లోని ఇజ్రాయెలీ సైన్యంపై ఎదురుదెబ్బకు తలపడినట్టు ఇజ్రాయెలీ ప్రతినిధి ప్రకటించారు.

సూయజ్ కాల్వకు చూడువ 50 మైళ్ళ దూరంలో మిట్లాకమాదుకు, దిర్‌గదగిపాదు మధ్య ప్రాంతంలో ఈజిప్టు సైనికులు టాంకులతోను, విమానాలతోను దాడి చేశారు.

కాలువ దక్షిణపు ఒడ్డునగల పోర్ట్ సేయిద్ రేవును చేరడానికి వెనుకకు పారిపోయే దాటికోసం ఈ దాడి ఉద్దేశించినట్టు ఆ ప్రతినిధి వెల్లడించారు.

నేటి ఉదయం పోరాటం కొనసాగుతూనే వున్నట్టు ఇజ్రాయెలీ వైమానికదళం మూడు ఈజిప్టు యుద్ధ విమానాలను, రెండు మిగ్ 17, ఒకటి మిగ్ 19 పడగొట్టినట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

దిర్ గదగిపా ప్రాంతంలో ఇజ్రాయెల్ దళాలు, ఈజిప్షియన్ బ్రిగేడ్‌కు జరిగిన సమరంలో దాదాపు 100 ఈజిప్టు టాంకులను ధ్వంసంచేసినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

ఇంతవరకు ధ్వంసమైన ఈజిప్టుటాంకులు 250 వరకు వుంటాయని ఇజ్రాయెలీ అధికారులు అంచనా వేశారు.

గత సోమవారం యుద్ధం ప్రారంభం కావడానికి ముందు సినాయ్‌లోగల ఈజిప్షియన్ సాయుధశకటాలలో ఇవి మూడింట రెండువంతులు వుండేవట.

అల్జీరియాకు మొరాకో నిరసన

రాబాత్, జూన్ 8— మొరాకో, లిబియాలలో అమెరికా స్థావరాలపై దాడి చేయడం సిరియా గా దేశాల వర్కర్లను అల్జీర్సు రేడియో రెచ్చగొట్టడాన్ని తమ అంతరంగిక వ్యవహారాలలో అల్జీరియా జోక్యం కల్పించుకోవడంగా మొరాకో రేడియో విన్న ప్రకటించింది.

అమెరికా, రష్యాలపై చైనా ఆరోపణలు

పీకింగ్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను బెదిరిస్తున్నవట

హాంకాంగ్, జూన్ 8— స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటిస్తానని, చైనాకు వ్యతిరేకంగా "ఇండియా అభివృద్ధి కరోధకులతో" కలిసి సమాధ్య ఏర్పరచినట్టు రష్యా, అమెరికాలు పాకిస్తాన్‌పై నిజానా భయానక క్షుద్ర పాగిస్తున్నవని చైనా మొన్న ఆరోపించింది.

అసియాలో చైనా వ్యతిరేక వలయాన్ని సృష్టించడానికి అమెరికా రష్యాలు చేస్తున్నకుట్రలో ఒక భాగంగా పీపుల్స్ రిపబ్లిక్‌లో ఒక బ్యాంకులో విధ్వంసం జరిగినట్టు న్యూచైనా వార్తా సంస్థ తెలియజేసింది.

ఈజిప్టు ఎదురు దాడి

కయిరో, జూన్ 8—

సైనాయ్ ఎడారిలో ఈజిప్టు దళాలు నేడు ఇజ్రాయెల్ బలాలపై ఎదురు దాడి జరిపినవి

అల్జీరియా నుంచి కొత్తగా మిగ్ విమానాలు ఈజిప్టుకు వచ్చాయి

యుద్ధ గమనంలో నేడు నిర్ణయాత్మకమైనదిగా కయిరో రేడియో అభివర్ణించినది.

సైనాయ్ ద్వీపకల్పం చివర కొనకు, ఎల్ అరిష్, తీరప్రాంతం మధ్య పోరాటంలో పెక్కు ఇజ్రాయెల్ పాయుధశకటాలు చిక్కుకొనిపోయాయని కయిరో రేడియో ప్రకటించినది.

ఇజ్రాయెల్ దళాలు ఇస్మాయిలాను పట్టుకొన్నవా?

లండన్, జూన్ 8— సూయజ్ కాల్వపైగల ఇస్మాయిలా అనే నగరాన్ని ఇజ్రాయెలీ దళాలు విన్న స్వాధీనం చేసుకొన్నట్టు బి. బి. సి. విలేకరి గురువారాత్రి తెలియజేశారు.

ఇజ్రాయెలీ దళాలు కాల్వపై తమ స్థావరాలను ఉద్రిక్తంగా పటిష్టపరచుకొన్నట్టు అ వార్తలో పేర్కొన్నారు.

తెహరాన్‌లోని ఒక ఇజ్రాయెలీ చేశారు. కాలికారి నుంచి తమ ప్రతినిధి పంపిన వార్తాన్ని పేర్కొంటూ బి. బి. సి. వెల్లడి జేసింది.

అయితే, ఇజ్రాయెలీ సైనిక వర్గాలు ఈ వార్తను నిరాకరించాయి

బెతహాం పతనం

ఇజ్రాయెలీ సైనికులు బెత్లహాం పట్టణాన్ని పట్టుకొన్నట్టు సైనిక ప్రధానాధికారి టెల్‌అవీవ్‌లో ప్రకటించారు.

బ్యాంకి కారు నుంచి లూటీచేసిన ధనం పట్టివేత

పాట్నా, జూన్ 8— ధన్‌బాద్ సమీపంలో మొన్న పీఠీ బ్యాంకి కారు నుంచి లూటీ చేయబడిన రు 2 57 లక్షల ధనంలో చాలావరకు పట్టుబడినట్టు మొన్న ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తల బట్టి తెలుస్తున్నది.

అయితే ఇతర సమాచారం ప్రకారం పోలీసులు విరాకరించారు. పట్టుబడిన కరెన్సీ నోటును బ్యాంకి రికార్డులలో పోల్చిచూస్తున్నట్టు వారు చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు వ్యక్తులను విన్న పోలీసులు అరెస్టు చేశారు. దీనిలో అరెస్టు చేయబడినవారి సంఖ

"స్వీయ ప్రతిష్ఠకోసం సంక్షోభాన్ని సృష్టించలేదు"

తనపై వచ్చిన ఆరోపణలకు నాసర్ ఖండన

లండన్, జూన్ 8— మధ్యప్రాచ్య సంక్షోభాన్ని తన ప్రతిష్ఠకోసం తాను స్వయంగా సృష్టించినట్లు వస్తున్న ఆరోపణను ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రెసిడెంట్ నాసర్ ఖండించారు.

మాజీ బ్రిటిష్ మంత్రి ఆంథోనీ నట్టింగ్ నాసర్‌ను ఇంటర్వ్యూ చేశారు. 1956 జూలైలో యుద్ధానికి దారితీసిన పరిణామాలకు బాధ్యత వహించి ఈడెన్ బ్రిటిష్ మంత్రివర్గం మంచి రాజీనామా చేశారు.

తాను వాస్తవంగా నాలుగు రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని అనుకొంటూ పుండగా నిరీయాను. దేమాస్కస్‌ను ఆక్రమించుకుంటానని ఇజ్రాయెలీ ప్రధాని లెవి ఎష్కోల్ ప్రకటనలు చేయడం జరిగిందని ప్రెసిడెంట్ నాసర్ ఆ ఇంటర్వ్యూలో చెప్పారు.

ఇజ్రాయెలీ ఎత్తుగడలను ఏ విధంగా తనక్కొనాని ముందుగా సైన్యాన్ని కేంద్రీకరించడం జరిగిందనే ప్రశ్నకు సమాధానంగా ఒకదానివెంట ఒకటి జరిగిపోయాయని ఆయన అన్నారు.

ఈ ఇంటర్వ్యూ గత శనివారం (జూన్ 3 న తేదీ) నాసర్ ప్రెసిడెంటు నివాస కయిరో గృహంలో జరిగింది.

పోలీసు సిబ్బందికి ఇచ్చే ప్రమాణం భత్యంలేక గురించి పునఃపరిశీలన జరపడానికి కేరళ ఎక్సైజ్ సంఘం పంపించినట్లు తిరువేంద్రం వార్త.

సవరణ

"ఆంధ్రజ్యోతి" 6-6-67 తేదీ 6వ పేజీ జమ్మి వెంకటరమణయ్య & సన్స్ ప్రకటనకు సంబంధించి వారి గుంటూరు రాత ఈ క్రింది విధంగా మందును.

గుంటూరు-14. ఉదయం 9నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు ది మెడికల్ స్టోర్స్, కొత్తపేట

వర్గీకృత ప్రకటనలు

ను

శ్రీ భరద్వాజ ఆయుర్వేద కో-ఆపరేటివు ఫార్మసీ అండ్ స్టోర్సు లిమిటెడ్, తెనాలి.

పై ఫార్మసీకు 1-7-67 నుండి 30-6-68 వరకు కావలసిన మూలికలు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు వివరములు, ఫారము కావలసినవారు రు 1/- పంపవలెను. టెండరు 28-6-67 సాయంత్రము 6 గంటలలోగా ఆఫీసుకు చేరవలెను.

తెనాలి, (సం) కె. దేవమయ్య,
2-6-67. కార్యదర్శి.

టెండరు నోటీసు

అమలాపురం మునిసిపాలిటీ

తేది 20-6-1967 తేదీ సాయంకాలము 4 గంటల వరకు అమలాపురం మునిసిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసర్ గారిచే 72" × 30" × 2' గల నాలుగున్నూ 72" × 48 × 2' కొలతలు గల రెండున్నూ U ఫోమ్ పేట్రనెను సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంకాలము 4½ గంటలకు హాజరైన టెండరుదార్లు సమక్షాన తెరవబడును. టెండరు చేసుకోదలచు టెండరు సమయమునకు ముందు రూ 30/- ధరావత్తు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.

టెండరు భాగాలు ఎన్నిదినములలో వరకు సప్లయి చేయగలరో టెండరులో మనిహరించవలెను.

(సం) వి. వి. క్రిష్ణయ్య,
కార్యదర్శి మరియు ప్రత్యేకాధికారి

ప్రకటన

గుడివాడ తాలూకా లింగవరం గ్రామ కాపురస్తుడు ఇందిమూరు శకానందం తెలియజేయునది.

నా భార్య రామతాయమ్మ ఇప్పటికి సుమారు 8 మాసములు క్రిందట ప్రవేశించి మతి స్థిమితము లేక ఎటోవెళ్లినది. వదలి పెట్టిది 12-5-1967వ తేదీని ఇలు వదలి వెళ్ళిపోయి కనిపించుటలేదు. ఎంతవెదికినూ ఆమెజాడ తెలియరాలేదు. ఆమె వయస్సు 35 సంవత్సరములు. దామన దాయ రంగు. ఎత్తు 4½ అడుగులు. ముందు పరుసపై పళ్ళు ఎత్తుగా వుండును. ఆమె వంటిమీద ముదు ఇతర బంగారపు గాజులు నాలుగు ఎరసల గొలుసు, మంగళసూత్రపు గొలుసు. మంగళసూత్రములు, చెవులకు దిద్దులు జోడు వున్నవి. ఆమె ఆచూకీ తెలియజేసినవారికి రూ 100.00 ల బహుమానం యివ్వబడును. ఎవరైనా ఆమెను ఎవరైనా ప్రాంతాలో నోట్లు గాని, యితర అన్యాక్రాంతములు గాని, వ్రాయించుకున్న అట్టివి ఏవయినా చెల్లనివారు.

లింగవరం. (సం) నందమూరు
ది 2-6-1967. శకానందము వారు

ఇందిరా గాంధికి ఇజ్రాయెల్ ప్రధాని లేఖ

అరబ్ దేశాల దురాక్రమణ చర్యను ఖండించాలని కోరుతూ

టెల్‌అవీవ్, జూన్ 8 — ఇజ్రాయెల్‌పై అరబ్ దేశాలు జరిపిన దురాక్రమణను నిష్కర్షగా ప్రకటించి ప్రస్తుత ఉద్రిక్తత ఇతర దేశాలు మరింతగా పెంచకుండా నివారించడానికి ఇండియా కృషి చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ ఇజ్రాయెలీ ప్రధాని లెవీ ఎష్కోల్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విన్న ఒక సందేశం పంపారు.

ప్రధాని ఇందిరకు కోసిగిన్ సందేశం

న్యూఢిల్లీ జూన్ 8— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సోవియెట్ ప్రధాని కోసిగిన్ నుంచి ఒక లేఖ అందినట్టు అధికార ప్రతినిధి ఒకరు విన్న చెప్పారు.

ప్రస్తుత సమస్యల గురించి తమ అభిప్రాయాలను కోసిగిన్ ఆ లేఖలో పంచినట్టు తెలుస్తున్నది.

ఎకిప్టు ఆసియా సంక్షోభం గురించి ఈ సమయంలో రష్యా వైఖరి గురించి ఆ లేఖలో కోసిగిన్ స్పష్టం చేసినట్టు తెలుస్తుంది.

సమైక్య అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధం ప్రారంభం కాకముందు ఈ లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధి ఈ లేఖకు తగిన సమాధానం పంపుతారని తెలుస్తున్నది.

"లండన్ టైమ్స్" వ్యాఖ్య

లండన్ జూన్ 8 — సూయజ్ కాల్వను మూసివేయడంవల్ల ఇండియాలాంటి దుర్బిక్ష ప్రాంతాలకు ఆహార సరుకులకు అటంకం ఏర్పడగలదని లండన్ టైమ్స్ విన్న వ్యాఖ్యానించింది.

"జపానుకు అరబ్ ఆయిల్ సరఫరా నిలిపివేయకు"

జపాన్ విదేశాంగమంత్రికి అరబ్ ప్రతినిధుల స్పష్టీకరణ

టోక్యో, జూన్ 8 — ఇజ్రాయెలీ-అరబ్బు యుద్ధంలో ఇజ్రాయెలీ పక్షం వహించిన దేశాలకు తప్ప మిగిలిన అని దేశాలకు అరబ్బు ఆయిల్ సరఫరా చేయడం జరుగుతుందని విన్న జపాను విదేశాంగ కార్యాలయంలో తమను కలుసుకున్న జపాన్ విదేశాంగమంత్రి శ్రీ కిచియో మికికి ఏడు అరబ్బు రాజ్యాలకు చెందిన దౌత్యప్రతినిధులు చెప్పారు.

ఆయిల్ సరఫరాను నిలిపివేయడంకాని, సూయజ్ కాలువను నిరవధికంగా మూసివేయడంగాని చేసిన పక్షంలో అది జపాను పరిశ్రమలమీద, వర్ధమాన ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థమీద విపరీత పరిణామాలను కలుగజేయగలదని జపాను విదేశాంగమంత్రి శ్రీ మికికి అన్న విమ్మట ఈ హామీ ఇవ్వబడినట్లు పి. టి. ఐ విలేకరి డి. రోజ్ తెలియజేశారు.

ఇది ఇలా వుండగా మధ్యప్రాచ్య సంక్షోభం కొనసాగి ఆయిల్ సరఫరా బంద్ అయ్యేపక్షంలో జపాను పరిశ్రమలకు కావలసిన ఆయిల్‌ను సమకూర్చుకోడానికి జపాను ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రతిసంవత్సరం అరబ్బు దేశాలు నుంచి జపానుకు 2 లక్షల బ్యారెల్స్ పెట్రోలు వస్తున్నది. జపాను అవసరాలలో ఇది 80 శాతానికి సమానమని తెలుస్తున్నది.

అరబ్బు దేశాలు ఆయిల్ సరఫరా నిలిపివేస్తే వర్ధమాన ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థను అది పెద్దదెబ్బ అనేది స్పష్టం.

అరబ్బు ఇజ్రాయెలీ యుద్ధంలో జపాను పూర్తి తటస్థ విధానాన్ని పరిశీలించి విదేశాంగ మంత్రి శ్రీ కిచియో మికి వుపన్యాసం చేశారు. శాంతియుత ఒప్పందానికి ఐక్యరాజ్య సమితి ద్వారా తాను చేయగలిగినదంతా చేయనున్నట్లు శ్రీ మికి హామీ ఇచ్చారు.

అమెరికాతో లెబనాన్ దౌత్య సంబంధాలు రద్దు

అర్జీర్స్, జూన్ 8—ప్రెస్. అమెరికాతో లెబనాన్ దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్నట్లు విన్న కయిరో రేడియో ప్రకటించింది.

జూన్ ఏడవ తేదీన ఒకనర్సీస్ బస్సు బడిపిల్లల గుంపుగుండా దూసుకుపోగా ఒక బాలుడు మరణించినట్టు. ముగురు బాలికలు గాయపడినట్టు కాలికట్ వార్త.

అరబ్బులకు చైనా సైనిక సహాయానికి చౌఎన్-లై హామీ

ప్రెసిడెంట్ నాసర్‌కు సందేశం

కయిరో, జూన్ 8—మధ్యప్రాచ్య సంక్షోభంలో అరబ్బులకు సైనిక సహాయం పంపగలనని కమూ విన్నవైన్నాధాని చౌఎన్-లై ప్రెసిడెంట్ నాసర్‌కు ఒక సందేశం పంపినట్టు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చిందని ఏటిఐ విలేకరి శ్రీ ఎల్. ఎడ్ లాజరస్ తెలియజేస్తున్నారు.

అరబ్బుల తరపున సోవియెట్ యూనియన్ ఈ యుద్ధంలో జోక్యం కల్పించుకోనందుకు చౌఎన్-లై ఆ సందేశంలో తీవ్రంగా విమర్శించాడు. అమెరికాతో సోవియెట్ యూనియన్ కుమ్మక్కవడమే ఆ దుస్థితికి కారణమని ఆయన అన్నారు.

అరబ్బు రేడియో ప్రసారాలలో చౌఎన్ లై సందేశానికి ప్రాముఖ్యం ఇవ్వబడింది. అరబ్-ఇజ్రాయెలీ యుద్ధంలో సోవియెట్ యూనియన్ అరబ్బులకు సహాయం చేయకపోవడం వల్లవారు దాని విస్మృహ చెందారు.

ఇండియా సందర్శనకు ఏల్సన్ ఆకాంక్ష

లండన్, జూన్ 8—ఇండియాను సందర్శించాలనికాంక్షగా ఆకాంక్షిస్తున్నానని అయితే, అది ఎప్పుడు సాధ్యమౌతుందో చెప్పడం కష్టమని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ పార్లమెంటులో ప్రకటించారు.

లేబర్ సభ్యుడు శ్రీ ఫ్రాన్సిస్ నూబెల్ వేసిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ విల్సన్ ఈ విషయాన్ని తెలియజేశారు.

మీర్జా అఫ్జల్ బేగ్

శ్రీనగర్, జూన్ 8— ఒకనెల 15 రోజుల క్రితం అలిండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో వైద్య పరీక్షకోసం ఢిల్లీకు వెళ్లి కొనివచ్చిన షేక్ బుల్లా సన్నిహితుడు మిర్జా అఫ్జల్ బేగ్‌ను తిరిగి విన్న విమానంలో ఇక్కడికు తీసుకొనివచ్చారు.

శ్రీనగర్ పట్టణం వెలుపల ఒక ఇంటిలో శ్రీ బేగ్‌ను గృహనిర్బంధంలో వుంచారు. అయనను ఇక సొంత వైద్యుడే చూస్తాడు.



అంతర్జాతీయ కార్మికసంస్థ సమావేశంలో భారతీయ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడానికి జెనీవా వెళ్ళిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ హరీకిషన్ ఢిల్లీలో మిత్రులు. అధికారుల వీడ్కోలు

పెట్రోల్ సప్లయిపై బ్రిటిష్ ప్రభుత్వం సంప్రతింపులు

లండన్, జూన్ 8— అరబ్ రాజ్యాలు పెట్రోల్ ఎగుమతులను నిషేధించడం వల్ల బ్రిటిష్ ప్రభుత్వం సప్లయిల విషయమై పెట్రోలు కంపెనీలతో అత్యవసర సంప్రతింపులు ప్రారంభించింది.

దేశం అవసరాలలో 80 శాతం వరకు మధ్యప్రాచ్యం నుంచే వస్తున్నప్పటికీ, పెట్రోల్ కొరత ప్రమాదం వెంటనే వుండబోదు.

విదేశం ఎకు వకాలం కొనసాగితే దేశం అవసరాలలో ఇబ్బంది ఏర్పడగలదని పార్లమెంటరీ వర్గాలవారు అంటున్నారు.

టోక్యో, జూన్ 8 ఇజ్రాయెల్ పై పోరాటాలు సాగించడంలో అరబ్ లకు సహాయాన్ని అందించగలమని ఉత్తర కొరియా వాగ్దానం చేసింది.

"ఇజ్రాయెల్ మిడిసిపాటుకు సామ్రాజ్యవాదులప్రోత్సాహం కారణం"-సోవియెట్ పత్రిక వ్యాఖ్య

మాస్కో, జూన్ 8— ఇజ్రాయెలీ పరిపాలకులు తమ దేశాన్ని పక్షమాసియాలో కాంతికి భంగంకలిగించే కేంద్రంగా దూషించిన సోవియెట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" ఆరోపించింది.

పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్ దురాక్రమణ విధానం ఎంతకాలం కొనసాగుతుందని సోవియెట్ పత్రిక ప్రశ్నించింది.

తమ దుస్సాహస ధోరణులు తమ పురోభివృద్ధికి తీవ్రమయిన ప్రతిబంధకాలుగా తయారయ్యాయి. ఇజ్రాయెల్ మనుగడికే ముప్పు వాటిల్లగలదన్న సమస్యాన్ని ఇజ్రాయెల్ నాయకులు గుర్తించవలసిన సమయం ఆసన్నమైనదని ఆ పత్రిక హెచ్చరించింది.

సోవియెట్ ప్రభుత్వ పత్రిక ఇంకా ఇలా పేర్కొన్నది:

"అలక్ష్య పూరితమైన విధానానికి ఇక భవిష్యత్తులేదు ఇజ్రాయెలీ పాలకులు ఈ సమస్యాన్ని గమనించాలి. విప్లవాత్మకమైన మార్పులు ప్రపంచాన్ని అలముకుంటున్న ప్రస్తుత యుగంలో దురాక్రమణ పూరితమైన చర్యలు ఎన్నటికీ అర్థవంతమైనవి కాజాలవు.

"వివ్వత్తో చెలగాటమాడుతూ దాన్ని మరింతగా ప్రజ్వలింపచేస్తూ ఇజ్రాయెల్ అత్యంతనాశకరమైన విధానాన్ని అవలంబిస్తున్నది."

ఇజ్రాయెల్‌తో ఆంగ్లో-అమెరికన్‌లు లాలూచీ పడినట్లు ఇజ్రాయెల్‌కు వాడు సమానయుద్ధంలో తోడ్పడినట్లు ఈ పత్రిక చేసిన ఆరోపణల గురించి పేర్కొనకుండా సోవియెట్ పత్రిక ఇలా ఉద్ఘాటించింది:

"అమెరికాలోను, బ్రిటన్‌లోను కొందరు వలిమ అనియాలో యుద్ధాన్ని యుద్ధాన్నిలంగా రగుల్కొన్నదని అనుకొంటున్నట్లు నటిస్తున్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణ దాడుల దుస్సాహస విధానాలను ప్రోత్సహిస్తూ తాను స్వప్రయోజనాలను పరిరక్షించుకొనడానికి సామ్రాజ్యవాదులు యత్నిస్తూ వుండకపోతే ఇజ్రాయెల్ బాంబర్లు ఆకాశంలో విహరించడం, ఇజ్రాయెల్ శతఘ్నులు అగ్ని వర్షాన్ని కురిపించడం ఎన్నటికీ జరిగివుండేది కాదు. అట్లాంటిక్ కు ఇరువైపులగల శక్తివంతమైన వర్గాలు ప్రయత్నించినంత ఇజ్రాయెల్ పాయింటిలాలు ఖండించిందుకుండా ఏరోధించి వుండేవి కావి ఆశక్తులు అట్టి అవకాశాలను వినియోగించుకోలేదు

"తూర్పు మధ్యధరా సముద్రంలో అమెరికన్ అవుట్ పోకాదళం విన్యాసాలు నిర్వహించడం ద్వారా అమెరికన్‌లు ఇజ్రాయెల్ పైవికారికారిని ప్రోత్సహించారు. బాన్ యుద్ధోన్మాదులు కూడా ఈ విషయంలో జోక్యం లేకపోలేదు వారికూడా ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులకు అండగా నిలిచారు.

అల్జీరియాలో అమెరికా పౌరులు

స్వదేశానికి వెళ్ళవలసిందిగా అమెరికా దౌత్య కార్యాలయం సూచన

అల్జీర్స్, జూన్ 8— అల్జీరియా అమెరికాలో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్న నేపథ్యాలో ఉన్న 650 మంది అమెరికా పౌరులను వెంటనే స్వదేశానికి వెళ్ళవలసిందిగా అమెరికా రాయబార కార్యాలయం సలహా ఇచ్చింది.

బ్రిటిష్ దౌత్య ప్రతినిధులు కూడ తమ దేశీయులకు అదే విధమైన సలహా ఇచ్చారు.

అంతర్జాతీయ వివాదాల పరిష్కారం

బలప్రయోగం ద్వారా జరగకూడదని నేపాల్ అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి జూన్ 8— మధ్యప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులు నేపాల్ ఉన్న ఆందోళన ప్రకటించింది. అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి బలప్రయోగానికి దిగకూడదనే తన సిద్ధాంతాన్ని ఈ సందర్భంలో అదిపున ఉద్ఘాటించింది.

నేపాలీ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం యుద్ధరంగంలో లేదని, సంప్రతింపుల పట్టికవద్ద ఉన్నదని నేపాల్ ఉప ప్రధానమంత్రి శ్రీ కీర్తినిధి అన్నారు.

నేపాలుకు ఇజ్రాయెల్‌తోను, అరబ్ దేశాలతోను దౌత్యసంబంధాలు ఉన్నాయని, నేపాలు అభివృద్ధి ఇజ్రాయెల్ కొంతసహాయం చేస్తున్నదని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్‌కు ఐక్యరాజ్యసమితి ఒక రాయబార కార్యాలయం ఉన్నది నేపాల్‌కుమాత్రం టెల్-అవీవ్‌లో రాయబార కార్యాలయంలేదు. రోమ్‌లోని నేపాల్ రాయబార కార్యాలయమే ఈ వ్యవహారాలను కూడా చూస్తున్నది.

ఇజ్రాయెల్ నగరాలపైనను, సైనికస్థావరాలపైనను సిరియా విమానాలు బాంబులు దాడిని ప్రారంభించనున్నట్లు డమాస్కస్ రేడియో ప్రకటించింది.

సిరియా యుద్ధరంగంలోనికి ప్రవేశించినదని. సిరియా సాయుధదళాల ప్రధానాధికారి చేసిన ప్రకటనను డమాస్కస్ రేడియో ప్రసారం చేసింది.

"బుణాల చెల్లింపును వాయిదావేస్తే ఆర్థిక సహాయం సాధ్యంకాదు"

—శ్రీ మురార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8—

కొన్ని రాష్ట్రాలు కేంద్రానికి ఈ సంవత్సరం చెల్లించవలసిన వడ్డీ లేదా మొత్తం బుణంపై మారటోరియం ప్రకటించడానికి తానంగీకరించే పక్షంలో, ఆయా రాష్ట్రాలకు తాను వాగ్దానంచేసిన మేరకు అరిక సహాయం చేయడం సాధ్యంకాదని ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో స్పష్టంచేశారు.

కేంద్రానికి రాష్ట్రాలు చెల్లించవలసియున్న వడ్డీలు బుణాలను దు 195 చెక్కల మేరకు తాను కేంద్ర బడ్జెట్‌లో చేర్చిలట్టు శ్రీ మురార్జీ తెలిపారు రాష్ట్రాలు నల్లించవలసియున్న ఈ మొత్తంపై వాయిదాను ప్రకటించడానికి తాను అంగీకరించే పక్షంలో ఆ మేరకు కేంద్ర బడ్జెటు తాను లెక్కించవలసి వస్తుందని అది రాష్ట్రాలకు ఎంతగానో ప్రయోజనకారి కాగలదని శ్రీ మురార్జీదేశాయ్ తెలిపారు.

పంజాబు రాష్ట్రం ఈ సంవత్సరానికి కేంద్రానికి చెల్లించవలసియున్న వడ్డీపై మారటోరియం ప్రకటించాలని పంజాబు ముఖ్యమంత్రి కోరిన విషయం విదితమేనా. కోరితే ఆర్థిక మంత్రి ఏమి సమాధానమిచ్చారని శ్రీ కృష్ణమూర్తి ప్రశ్నించగా, శ్రీ మురార్జీదేశాయ్ పై విధంగా సమాధానమిచ్చారు.

అంతకుముందుగా ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ సభలో మాట్లాడుతూ బుణం తిరిగి చెల్లింపును వాయిదా వెయాలని ఎంతకాలు, బెంగాల్, కేరళ, పంజాబువంటి కొన్ని రాష్ట్రాలు కేంద్రాన్ని కోరాయని. తుదకుబుణాన్ని తిరిగి చెల్లించడానికి మీరాదు అంగీకరించినదని తెలియజేశారు.

1967 మార్చినెల 31 వ తేదీ నాటికి రాష్ట్రాలకు 4600 కోట్ల మేరకు బుణాలను కేంద్రానికి తిరిగి చెల్లించవలసి వున్నదని శ్రీ పంత్ తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు పదివేల కోట్లను రాష్ట్రాలకు బుణంగా విచ్చినదని తెలిపారు.

సరిహద్దుప్రాంతాలలో ప్రజలను ఖాళీ చేయించే ప్రతిపాదన

లోకసభలో శ్రీ దావన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 8— పంజాబుమాంగ దళక కార్యకలాపాలను, ఆక్రమంగా చొచ్చుకురావడాన్ని విరోధించే విధంగా ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల మధ్య నివసించే ప్రజలను ఖాళీ చేయించాలన్న ఒక సూచనను హోం మంత్రి శ్రీ దావన్ లోకసభలో ప్రతిపాదించారు.

సరిహద్దు ప్రాంతాలలో నివసించే అల్పసంఖ్యాక ప్రజలంతా పంజాబీలకు చెందినవారని తాను అంగీకరించడానికి శ్రీ దావన్ కొన్ని ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

రాజస్థాన్‌లోని బార్మర్ సరిహద్దు జిల్లాల నివశిస్తున్న కొంతమంది ప్రజలు, సరిహద్దు ప్రాంతాలలోవున్న పాకిస్తానీలతో కలిసి దేశద్రోహ కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు వచ్చినవార్తలు నిజమేనా అని డాక్టర్ కర్ణ సింగ్ ప్రశ్నించారు.

ఈ ఆరోపణలో ఎట్టి నిజంలేదని శ్రీ దావన్ శ్రీ కర్ణసింగ్‌కు తెలియజేశారు.

సరిహద్దు ప్రాంతంలో నివసించే ప్రజలను ఖాళీ చేయించాలన్న ప్రతిపాదనను శ్రీ బలరాజ్ మధోక్ చేయడం జరిగింది ప్రజలను ఖాళీచేయించే ప్రశ్నే లేదు. శ్రీ దావన్ లోకసభలో విన్న స్పష్టంచేశారు.

శ్రీమతి ఇందిర స్వీకరించిన బహుమతులు

సభ్యులుచేసిన ఆరోపణలపై రాజ్యసభలో శ్రీమురార్జీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 8— ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధి అధికారంలో లేనప్పుడు ఆమె స్వీకరించిన బహుమానాల పట్ల ఆరోపణలు చేయడం సభ్యులకి యుక్తం కాదని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ విన్న రాజ్యసభలో శ్రీరాజ్ నారాయణకు హితవు చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధి స్వీకరించిన బహుమానాల గురించి మరి పలువురు సభ్యులు పదేపదే ప్రశ్నించారు.

సోవియెట్ మాజీ ప్రధానికిలా కృశ్చేవ్, శ్రీమతి ఇందిరా గాంధికి లభించిన బహుమతులు ఇచ్చిన పద్ధతిలో ఎయూరుచేయబడిన కోటు "పాంకోటు" అని, కృశ్చేవ్ విజ్ఞప్తి మేరకు ఆ పాంకోటును శ్రీమతి గాంధి తనవద్ద జాగ్రత్తగా దాచుకొన్నట్లు శ్రీ మురార్జీ దేశాయ్ సభ్యులకు వివరించారు.

కృశ్చేవ్ కోటును బహూకరించిన సమయంలో శ్రీమతి ఇందిరా గాంధి మంత్రి కాదని, కనీసం పార్లమెంటు సభ్యురాలుకూడా కాదని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు.

నాలుగునెలలు అయిదు లక్షల మేరకు విలువచేసే కోటును ప్రధాని తనవద్ద ఏ పద్ధతిగా వుంచుకున్నారని శ్రీ రాజ్ నారాయణ్ ప్రశ్నించారు.

బహుమతుల విషయంలో మంత్రులకు, అధికారులకు నిబంధనలు వర్తిస్తాయని ప్రయోజనం వ్యక్తుల కలిగిస్తుందని శ్రీ మురార్జీ అన్నారు. అంతేకాకుండా "గౌరవ పీఠంపైన సభ్యునికి ఒక బహుమతి లభించిన పక్షంలో దానిని ఇతరుల దగ్గర దాచవలసిన అవసరం ఏమీలేదు" అని శ్రీ మురార్జీ అన్నారు.

ప్రధాని అధికార నివాస భవనం సంస్థ

న్యూఢిల్లీ జూన్ 8— ప్రధానికి శాశ్వతమైన ఒక అధికార నివాసస్థానం ఉండాలని విన్న రాజ్యసభలో కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు అంగీకరించారు. ఈ సమస్యకు తగిన ఒక పరిష్కారం కనుగొనబడుతుందనే దాంట్లో తన కెట్టి సందేహం లేదని ఆయన అన్నారు.

ప్రధాని తీన్‌మూర్తి మార్గ్ భవనంలోకి వెళ్ళకూడదనుకుంటే దీర్ఘయోచనతోనుకున్నారా అని ప్రశ్నకు సమాధానంగా అలాంటి నిర్ణయం జరగలేదని చెప్పారు. అయితే ఆమె తీన్‌మూర్తి భవనానికి వెళ్ళబోతున్నట్లు వచ్చిన వార్తకూడా నిజంకాదని ఆయన అన్నారు. ఆ భవనం నెహ్రూ మ్యూజియంగా ఉండగలదని ఆయన అన్నారు.

తీన్‌మూర్తి భవనం క్రింద 44 ఎకరాల స్థలం ఉన్నందువల్ల ప్రధాని నివాసభవనాన్ని దాంట్లో నిర్మించాలని శ్రీ పటేల్ అన్నారు.

శ్రీ టూనీక్‌గుప్తా మాట్లాడుతూ ప్రధాన మంత్రి నివాస భవనంలాంటి చిన్న సమస్యను కూడ ప్రభుత్వం పరిష్కరించలేకపోతున్నదా అని ప్రశ్నించారు. వ్యక్తిగతంగా వచ్చేవారిని నివాసానికి అది ఒక పెద్ద జాతీయ సమస్య స్థాయికి చరిత్రకు కనపడుతున్నదని ఆయన అన్నారు.

పట్టణానికి దానికి ఏమైనా పరిష్కారం ముందే చెప్పవలసి నని మంత్రి అనగానే శ్రీ టూనీక్‌గుప్తా తమిళుడు లేని నేనే సమస్యను పరిష్కరించగలమ. నా నియోజకవర్గం ప్రధాని నివాస గృహానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 8— హిందూ మహాసముద్రంలో తాను కొనుగోలు చేసిన ద్వీపాలలో నైనిక స్థావరాలను ఏర్పాటు చేయడం లేదని బ్రిటన్ ఇండియాకు వాగ్దానం చేసినట్టు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దాగ్లా మొన్న లోకసభలో ప్రకటించారు.

87 లక్షల వ్యయంతో అశోక్ హోటల్ విస్తరణ పథకం

రాజ్యసభలో సభ్యులు విమర్శ

న్యూఢిల్లీ జూన్ 8.87 లక్షల వ్యయంతో అశోకా హోటల్‌ను విస్తరించాలనే పథకం విన్న రాజ్యసభలో తీవ్ర విమర్శకు గురి అయింది చైర్మన్ శ్రీ వి.వి. గిరి ఈ విషయంమీద ఒకగంట చర్చకు అనుమతించారు ఈ విస్తరణ ప్రకారం హోటల్‌మీద ఒక పరిశ్రమణ గోపురం ఉంటుంది.

ఇలాంటి మితిమీరిన ఖర్చుకు ఇప్పుడు ఏమి అవసరం వచ్చిందని సభ్యులు ప్రశ్నించారు. డెండర్ అనుహ్యత్తగా వున్నప్పటికి దీనికి సంబంధించిన నిర్మాణం ఆ వ్యక్తికి యెందుకు ఇవ్వడం జరిగిందనే విషయంపై వివరణ జరిపించాలని వారు అన్నారు.

కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు మాట్లాడుతూ అశోక హోటల్స్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు హోటలును విస్తరించాలని నిర్ణయించిందని అన్నారు. అదనంగా రెస్టారెంట్స్ ఏర్పాటు చేయడంతోపాటు రివాల్వింగ్ టవరును కూడ నిర్మించాలని వారు నిర్ణయించారని మంత్రివెల్లడించారు. ఇది యాత్రికుల అవసరాలను తీర్చగలదని ఆయన అన్నారు. ఒక్క రివాల్వింగ్ టవర్ తప్పే అయిదు నుంచి పదిలక్షలవరకు వుండగలదని ఆయన తెలియజేశారు.

చెరకు ధర పెంచుతూ త్వరలో ప్రకటన

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 8— చెరకు ధరను హెచ్చిస్తూ ప్రభుత్వం "త్వరలో" ప్రకటన చేయగలదని ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ మొన్న లోకసభలో ప్రకటించారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ ఈ ప్రకటన చేయడంలో కొంత ఆలస్యమైనదని. ఇక త్వరలో వస్తుందని తెలియజేశారు.

ధరను ఏ మేరకు పెంచేది నిర్ణయించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా ఆహార మంత్రి చెరకు ధర పెంచడం వల్ల ఎక్కువ ధర కూడా పెరుగుతుందని అన్నారు.

రాజా ఆర్ యన్ ఆర్. కె. రంగారావు కాలేజి

బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా.

పై కాలేజీ జూన్ 20, 1967వ తేదీని తిరిగి తెరవబడును. కాలేజీలో బోధించబడు పాఠ్య భాగములు:

ప్రీ యూనివర్శిటీ కోర్సు:

పార్టు : I ఇంగ్లీషు
పార్టు : II తెలుగు

పార్టు : III 1, లెక్కలు, ఫిజికల్ సైన్సు
(2, బయాలజీ, పౌరశాస్త్ర సైన్సు
(3, ఇండియన్ హిస్టరీ, ఎకనామిక్సు
(4, ఇండియన్ హిస్టరీ, సివిక్సు

బి. ఏ. & బి. యస్‌సి.

పార్టు : I ఇంగ్లీషు. తెలుగు. జనరల్ ఎడ్యుకేషను బి. ఎ పార్టు II హిస్టరీ. ఎకనామిక్సు పొలిటిక్సు బి యస్‌సి. పార్టు II లెక్కలు. ఫిజిక్సు కెమిస్ట్రీ.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములు కాలేజీ ఆఫీసులోగాని, లేక సంస్థ చిరునామాతో 10 పైసలు పోస్టు బిళ్ళలు అంటించబడిన కవరు ప్రిన్సిపాలుకు పంపినగాని పొందవచ్చును.

బి. సుబ్బిరెడ్డి,
ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ర

ఆంధ్ర యూనివర్సిటీ సిబ్బందికి కరవుభత్యం

సిండికేట్ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 8— ఆంధ్ర యూనివర్సిటీ సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వంతో సమానంగా కరవు భత్యాన్ని ప్రస్తుతం ఇస్తున్నారు. ఈమొత్తం కేంద్ర ప్రభుత్వం సిబ్బందికి ఇచ్చే కరవుభత్యంతో సమానంగా వుంటుంది. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఈ కరవు భత్యం యూనివర్సిటీ సిబ్బందికి ఇస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్సిటీలలోని అధ్యాపక సిబ్బందితో పోల్చి చూస్తే ఆంధ్ర యూనివర్సిటీ సిబ్బందికి కరవుభత్యం తక్కువే అయితే, ఇతర సిబ్బందికి మాత్రం మూడు యూనివర్సిటీలలోను రాష్ట్ర ప్రభుత్వంతో సమానంగా కరవుభత్యాన్ని ఇస్తున్నారు. కరవుభత్యాన్ని పెంచడం ద్వారా ఏడాదికి సుమారు ఆరు లక్షల రూపాయలు యూనివర్సిటీని అన్ని వర్గాల సిబ్బంది పై భర్చు పెట్టవలసి వుంటుంది.

ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ వైస్-చాన్సలర్ డాక్టరు కె. ఆర్. శ్రీనివాస అయ్యంగారు అధ్యక్షతన సమావేశమైన ముఖ్యమైన విషయాలపై నిర్ణయాలను తీసుకొన్నారు.

ఈ కింది విధంగా కరవుభత్యాన్ని ఇస్తారు: మూలవేతనం రు. 90 లోపు వారికి రు. 47 లు కరవు భత్యం వస్తుంది. మూలవేతనం రు. 90-100 మధ్యగలవారికి రు. 65 లు. రు. 110-140 మధ్యగలవారికి రు. 70 లు. రు. 150-200 మధ్యగలవారికి రు. 90 లు, రు. 210-300 మధ్యగలవారికి రు. 110 లు, రు 400-1000 మధ్యగలవారికి రు. 120 లు రు 1000 ల పైగా వున్న వారికి రు 100.

రేణిగుంట వద్ద చేయవలసిన ఏర్పాట్లు

శ్రీ ఈశ్వరరెడ్డి సూచనలు

తిరుపతి, జూన్ 8— స్వతంత్ర పార్టీ కొనసవట్టులు, దక్షిణ మధ్య రైల్వే వివిధ యోగదారుల సలహా సంఘం సభ్యులు శ్రీ ఎ ఈశ్వరరెడ్డి ఒక పత్రికా ప్రకటన చేస్తూ రేణిగుంట రైలుస్టేషన్ వద్ద వున్న ఓవర్ బ్రిడ్జికి ప్లాటుఫారాలకు మధ్య కనెక్షనులు ఇవ్వాలని సూచించారు.

యాత్రీకుల రద్దీ ఎక్కువగా వున్న దృష్ట్యా, మద్రాసు వెళ్ళే బొంబాయి ఎక్స్ ప్రెస్, మద్రాసు-బొంబాయి మెయిల్‌కు రేణిగుంటవద్ద ఒక మూలన తరగతి బోగీని తగిలించాలని దక్షిణ రైల్వే అధికారులకు శ్రీ ఈశ్వరరెడ్డి సూచనచేశారు.

రైతులతో సంబంధం లేకుండా ధాన్యాల ధరపరల నిర్ణయం

-మంత్రి శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) అనంతపురం, జూన్ 8 —

నూటికి 80 మందికి పైగావున్న రైతులతో సంబంధం లేకుండానే వారు పండించే ధాన్యాలు, తదితర సరకులకు ధరలను నిర్ణయించడంలో ఏమి ఔచిత్యం కలదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మొన్న ఇక్కడ విమర్శించారు

నూటికి ఏ నలుగురో, అయిదుగురో వున్న కన్నుమరుగును దృష్టిలో పెట్టుకొని ధరలను నిర్ణయించడం మంచిపద్ధతి కాదని అయన వక్కాణించారు.

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. పరిషత్తు చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి అయనకు సన్మానపత్రం సమర్పించారు. దాపుల సబ్సిడీలు ఎక్కువగా ఇవ్వవలెనని, విద్యుచ్ఛక్తి విరివిగా కావలెనని, తుంగభద్ర ఎగువకాల్వ రెండవ దశ పని ప్రారంభింపవలెనని, త్రాగునీరు తదితర వసతులను కల్పించవలెనని కోరారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెబుతూ తాము ప్రతాంగాటకి అనేక పనులు చేయవలెనని అనుకుంటూవుంటామని, కాని తమకు మంత్రిపదవి అప్పుసప్పుడు అడుపడుతూ వున్నందువల్ల ఏదీ చేయడానికి సమయం దొరకలేదు అన్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడి ప్రతిపక్షాలే చేస్తున్నాయని కొన్ని సమయాలలో వారు అనాదరం లేవదీస్తున్నారని. కనుక సమితి ప్రెసిడెంటు కూడా జనాన్ని వెంటవేసుకొని వచ్చి అలజడి, ఆందోళన చేయడం, ప్రభుత్వంపై వత్తిడి తేవడం అవసరంఅని కాని, ఏకపక్షంగా, అహింసాయుతంగా, శాంతియుతంగా ఆందోళన జరగడం అవసరమని అయన అన్నారు.

పెద్దపెద్ద ప్రాజెక్టులను కట్టడంకంటే రైతులను దాపులు త్రవ్వుకొనే అవకాశం ఇస్తే దాపుండెదని, ప్రాజెక్టులు సరే ఎలితాలు ఇవ్వవని రైతులు దాపు ఇమ్మాని చేసినట్టు గ్యారంటీగా సరే పరిహారం ఇస్తుందని ప్రాజెక్టులకంటే ప్రాముఖ్యంగా దాపుల ఎత్తకం చేయడం అవసరమని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

అయితే, దాపులు త్రవ్వుకోవడానికి ప్రభుత్వం అనుమతికి సాంకేతిక విషయాలు ఎదిరించి నీళ్ళు ఎడేటట్టు వుంటేనె పర్మిట్ ఇచ్చేటట్టు చూడవలెని, లేకపోతే ఒకే ప్రాంతంలో అనేక మంది ఒక్కవిడిగా దాపులు త్రవ్వడంవల్ల ఎవరికి కాలినంత నీరు లేక అనేక తోటలు ఎండిపోవడం జరుగుతుందని జల సమృద్ధిగా వదేటట్టు వుంటేనే దాపుత్రవ్వకం కావాలని అయన సలహా ఇచ్చారు.

ఉద్యోగులు బ్రిటిషువారి కాలంనాటి పద్ధతులను విడనాడవలెనని ప్రజలు వేళ్ళాన్నారని బ్యూరోక్రటిక్ ఎద్దతులు వదిలిరావలె మంత్రి హెచ్చరించారు

మంత్రి తీరారు జెమ వివారణ విధికి తోడ్పడవలెనని -జ్ఞప్తి చేయగా గుత్తి సమితివారు రు 1, 600లు ఇచ్చారు. దర్శవరం కాపరేటివ్ సొసైటి వారు వస్త్రాలు ఇచ్చారు. చైర్మన్ రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ వి. నారాయణరావు తాము సంపూర్ణంగా సహకరించి నెలోపుగానే నిధిని వసూలుచేసి హామీ ఇచ్చారు.

బీహారు క్షామనిధికి ఆంధ్రప్రదేశ్ నుంచి రెండవకోటాబియ్యం

ఎనిమిది వ్యాగన్ల సరఫరా

విజయవాడ, జూన్ 8 — బీహారు జెమ నిధికి ఆంధ్రప్రదేశ్ నుంచి రెండవ కోటాగా ఎనిమిది వ్యాగన్ బియ్యాన్ని సరఫరా చేసినట్టు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం మొన్న ప్రకటించారు. శ్రీకాకాని తమ ప్రకటనలో ఈ కింది విధంగా వివరించారు:

"బీహారు అన్నార్తులకు సహాయార్థం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు కరీంనగరం జిల్లా నుంచి రెండు వ్యాగన్లు, వరంగల్లు జిల్లా నుంచి రెండు వ్యాగన్లు, తూర్పుగోదావరి జిల్లా నుంచి నాలుగు వ్యాగన్ బియ్యం, ఆహార ధాన్యాలు వస్త్రాలు మొదలయిన వాటిని గతనెల 30 వ తేదీన పంపారు.

"కరీంనగరం జిల్లాలో మంత్రి శ్రీ కె.వి. నారాయణరెడ్డి, తదితర నాయకుల కృషి ప్రశంసనీయం వరంగల్లు జిలా పరిషత్తు చైర్మన్ శ్రీ ధర్మారెడ్డి ఇతర మిత్రులు, ఛాంబరి ఆఫ్ కామర్స్‌వారి కృషి చరిత్రాత్మకం. వారికి నా ధన్యవాదాలు.

"తూర్పు గోదావరి జిల్లాలో మంత్రులు శ్రీ తోట రామస్వామి, శ్రీ దుర్గరాజు రామలింగరాజు నాయకత్వాన జిల్లాలోని అన్ని పంచాయతి సమితి అధ్యక్షులు, కార్యకర్తలు కలసి దీనికో బీహారు జెమనిధికి సహాయంగా నిర్విరామంగా కృషిచేసి 943 బస్తాల బియ్యాన్ని సేకరించి రాజమండ్రికి చేర్చారు. అమలాపురం, గన్నవరం, కొత్తపేట, రాజోలు, పిఠాపురం, కసిలేశ్వరపురం సమితులనుంచి సేకరించినవి మాత్రమే ఆ జిల్లా మొదటికోటాగా బీహారుకు రవాణా చేయడం జరిగినది. ఈ విషయంలో ధృఢమైన సంకల్పంతో బీహారు అన్నార్తులకు సహాయపడిన వారందరి కృషి అభినందనీయం.

"ఈ మూడు జిల్లాలనుంచి సేకరించిన ఎనిమిది వ్యాగన్లు బీహారు కాంగ్రెసు సెంట్రల్ రిలీఫ్ కమిటి పనకన్ ఆశ్రమం, పాట్నాకు పంపినందుకు తూర్పు గోదావరి, వరంగల్లు కరీంనగరం జిల్లాలలో ఈ విధి సేకరణ కార్యక్రమంలో కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ఆహార ధాన్యాలను దానమిచ్చి అన్నార్తులకు సహాయపడిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు."

బంటుమిల్లి సమితిలో 158 బస్తాల బియ్యం విరాళం

బందరు, జూన్ 8— కృష్ణాజిల్లాలో బీహారు కరవు నివారణకై జరుగుతున్న విరాళాల వసూళ్ళలో భాగంగా బంటుమిల్లి సమితి ప్రాంతంలో కానన పట్టుబడ శ్రీ పిన్నింటి సమితేశ్వరరావు నాయకత్వాన సమితి అధ్యక్షులు శ్రీ ఎస్.కె.ఎస్. ప్రకాశరావు బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఎ. వి. ఎస్. ఎస్. సూర్యనారాయణ మూర్తి, సమితి విస్తరణాధికారులు సమితిలోని గ్రామ సేవకులు, ఇతర సిబ్బంది, పంచాయతీ అధ్యక్షుల సహకార సంఘాల అధ్యక్షుల సహకారాలతో గత నెల 24 వ తేదీన వెళ్ళిన బియ్యాన్ని ప్రత్యేక రైలులో 58½ బస్తాల బియ్యం: ఈ నెల నాలుగవ తేదీన వంపిన రైలులో వంద బస్తాల బియ్యం మొత్తం 158½ బస్తాల బియ్యం వసూలుచేసి పంపారు. సమితిలోని రైతులు, ఇతర ప్రజలు ఈ విరాళాలిచ్చారు.

అద్దంకి

అద్దంకి, జూన్ 8— ఇక్కడి ద్రాక్షి గ్రేడింగుకూలీలు బీహారు జెమనిధితులు సహాయార్థం ఇండియా ప్రధాని కరవునిధికి రు. 135 లు ఎంపి బీహారు ప్రజలపట్ల తమకుగల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

బిందెడు నీటి ఖరిదు పావలా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మదిర, జూన్ 8— మదిరలో మంచినీటి కరవు మరింత తీవ్ర పరిస్థితిలోకి వచ్చినది. గత నెల రోజులుగా ప్రజలు నీటికోసం రాత్రింబవళ్ళు ఎన్నోకష్టాలు పడుతున్నారు. వారం రోజులుగా ఈ నీటిఎద్దడి మరీ ఎక్కువయిపోయినది.

మామూలుగా వాడుకొనే బిందె నీరు 20 పైసలవరకు అమ్మకం జరుగుతున్నది. మదిరలోని సుమారు వంద కుటుంబాలు పైగా నీళ్ళకోసం నీటినితెచ్చి అమ్ముకొని, ఆ డబ్బుతో కుటుంబాలను గడుపుకొంటున్నారు.

నెలరోజులక్రితమే మదిరశాలూకా జనులపరంగా శ్రీ వెంకటేశ్వరస్వామి పర్వదిన బిందెడు నీరు 25 పైసలకు అమ్మారు.

ఈ నీటిఎద్దడిని తీర్చడానికి పంచాయతీవాడుగాని, రెవిన్యూశాఖవాడుగాని ఇప్పటివరకు ఎట్టి సౌకర్యాలు చేయకపోవడంవల్ల సర్పంచ్, ప్రజలు తీవ్రమైన నిరసనను తెల్పుతూ బాధపడుతున్నారు.

జొన్నపిలక తిని పశువుల మరణం

కనుమూరులో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కనుమూరు, జూన్ 8— హైబ్రిడ్ జొన్న పైరు కోసిన పిదప ఎదిగిన పిలక తిని మొన్న పిలువగల రెండు పశువులు వెంటనే చనిపోయాయి.

హైబ్రిడ్ జొన్న పిలకను కూడా "ఉంగిడి" తగిలే గుణం వుండడం వల్లనే ఈ పశువులు చనిపోయినట్టు రైతులు భావిస్తున్నారు.

రెండు బి. వి. జి. పశువులను రద్దు చేయడానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించినట్టు తిరువేంద్రం వార్త.

చేనేత పరిశ్రమకు ప్రత్యేక ఆర్థిక సంస్థ

ఏర్పాటుకై ప్రభుత్వానికి గుంటూరుజిల్లా ఐక్య చేనేత కార్మిక మహాసభ విజ్ఞప్తి

భట్టిప్రోలు, జూన్ 8—

చేనేత పరిశ్రమకు ప్రత్యేక ఆర్థిక సహాయక సంస్థను ఏర్పరచవలసినదిగా మొన్న ఇక్కడ జరిగిన గుంటూరుజిల్లా ఐక్య చేనేత కార్మిక మహాసభ ప్రభుత్వానికి సూచించినది.

భట్టిప్రోలు చేనేత సహకార సంఘం భవనంలో జరిగిన ఈ సభకు చేనేత నాయకులు శ్రీ దొంతు నాగయ్య అధ్యక్షత వహించారు.

సభను ప్రారంభిస్తూ శ్రీ భట్టు వెంకటేశ్వరరావు ఎలా సమస్యవల్ల ప్రభుత్వం నిర్లక్ష్యం కనపరుస్తున్నదని. అందరు కలసి చేనేత కార్మికుల కడగండ్లను తొలగించడానికి కృషిని కొనసాగించడవలసివున్నదని వివరించారు.

ప్రతినిధులు పరిశ్రమలో తాము అనుభవిస్తున్న కష్టాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత ప్రాథమిక సహకార సంఘాలకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బకాయిపడివున్న రు 65 లక్షలను తక్షణమే చెల్లించవలెనని తీర్మానించారు. నవరు మగ్గం స్థాపన విషయంలో ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నందుకు మహాసభ అందోళన ప్రకటించినది. రోవతులు, చీరెలు పూర్తిగా చేనేత రంగానికి ప్రత్యేకించవలెనని వీరు కోరారు.

చేనేత పరిశ్రమకు ప్రధాన అవసరాలయిన నూలుపై విధించిన సుంకాలు, పన్నును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయవలెనని, చేనేతకు అవసరమైనసూలును మిల్లుధరకు అందచేయవలెనని వీరు అభ్యర్థించారు.

రంగులు, రసాయనాలను ప్రభుత్వం తన ఏజన్సీద్వారా చేనేత పరిశ్రమకు అందించవలెనని, బ్యాంకులు చేనేతకు ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు గైకొనవలెనని, సొసైటీల దగ్గర పడుదలకాక విల్వవున్నవస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయవలెనని సభలో విజ్ఞప్తి చేశారు.

రిబేటు స్కీమ్ అవరణలో లోపములున్నాయని, సామర్థ్యం గల ప్రభుత్వం సరిదిద్దవలసినది పోయి, నామమాత్రపు ఉపశమన విధానంగా వున్న రిబేటు సూత్రాన్ని రద్దుచేయడం చేనేతకు గొడ్డలిపెట్టు వంటిదని, ప్రభుత్వం రిబేటు సూత్రాన్ని ఇన్నడుద్దందవలెనని సభలో తీర్మానించారు.

రాత్రికి శ్రీ జి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. ప్రభుత్వవిధానాలవల్ల చేనేత కార్మికులకు సంభవించిన కష్టాలను వివరిస్తూ శ్రీయుతులు టి. రామచార్యులు, వేముంపల్లి శ్రీకృష్ణ, కొరటాల సత్యనారాయణ, బట్టు వెంకటేశ్వరరావు, పరుచూరి వెంకటరత్నం ప్రభృతులు ఉపన్యసించారు.

ఎం. జి. రామచంద్రన్‌పై హత్యాప్రయత్నం కెనుగలో పిండితుడైన ఎం. ఆర్. రాధకు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించినట్లు మద్రాసు వార్త

ఒకేరాత్రి ఎనిమిది దొంగతనాలు

ఆకివీడులో సంఘటన

("ఆంధ్రజ్యోతి విలేకరి)

ఆకివీడు, జూన్ 8— ఇక్కడి సంత మార్కెట్టు పైపులు చెరువు మధ్యగల వర్లాంగు దూంలో ఒకే రాత్రి ఎనిమిదిచోట్ల దొంగతనాలు జరిగాయి.

తొలిగా స్థానికి రిక్షా యజమాని శ్రీ వడాల సుబ్రహ్మణ్యం ఇంటగల మొత్తం వస్తువులు, వేసవి కారణాన బయటపడుకొన్న శ్రీల మంగళసూత్రాలు, పుస్తెల బొందెలు దొంగిలించారు.

తరువాత దాలాచోట్ల బయట పడుకొన్న పైపుల రెడువుపద్ద బయటపడుకొన్న ఒక శ్రీ పెరలో వున్న పైలబొందు అపహరిస్తుండగా ఆమెకు మెలకువ వచ్చి కేకలుపేసి తన పుస్తెల బొందెను పట్టుకుని దొంగతో పెనుగులాడగా, సూత్రాలు తెంపుకొని దొంగ పారిపోయాడు.

ఆకివీడులో ఇటువంటి దొంగతనాలు లోగడ ఎన్నడు జరగలేదు. స్థానికులు భయాందోళనలతో వున్నారు.

స్థానిక పోలీసు సిబ్బంది దొంగల కోసం గాలిస్తున్నారు. ఇంతవరకు ఎవరు పట్టుబడలేదు.

పశ్చిమ గోదావరి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

ఏలూరు, జూన్ 8—పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతన, ఇక్కడ ఎదవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం తమ సందేశమిస్తారని ప్రధాన కార్యదర్శి శ్రీ కమ్ముల సుబ్బయ్య తెలియజేశారు.

యువజన కాంగ్రెసు

పశ్చిమ గోదావరి జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం సమావేశం పరిషత్తు చైర్మన్ శ్రీ చేగొండి హరిబాబు అధ్యక్షతన ఎదవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని కాయిల్ కనీనరు శ్రీ వట గర్ల రామమోహనరావు తెలియజేశారు.

దెందుకూరులో పాఠశాల దగ్ధం

పాలడుగులో కూడా అగ్ని ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మదిర, జూన్ 8— ఇక్కడకు సమీపాన గల దెందుకూరులో మొన్న అగ్ని ప్రమాదం సంభవించి పాఠశాల దాని ప్రక్కన వున్న రెండు పూరిపాకలు దగ్ధమైపోయాయి.

పాఠశాలలోని పైకప్పు, వరండాలు, తదితర సామాగ్రి పూర్తిగా దగ్ధమైపోయాయి

ప్రమాదం సంభవించిన వెంటనే ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. రాధాకృష్ణమూర్తి, సమితి ప్రెసిడెంటు శ్రీ పెమిరెడ్డి ప్రతాపరెడ్డి, తహశీల్దారు శ్రీ ఎం. కోటేశ్వరరావు వెళ్ళి సమాచారం తు. 15 వేల నష్టం సంభవించినట్టు తెలియజేశారు.

పాలడుగు

మదిర సమీపాన గల పాలడుగులో కూడా అగ్ని ప్రమాదం సంభవించి పూరిపాక దగ్ధమయి సుమారు రెండు వేల రూపాయల ఆస్తినష్టం జరిగినది.

మధిర

మదిరలో అగ్నిప్రమాదం సంభవించగానే ప్రజలందరు దానిని అదుపులోకి తెచ్చారు.

ఎండ దెబ్బకు ఆరుగురి దుర్మరణం

గత మూడు రోజులుగా సుమారు ఆరుగురు ఎండ దెబ్బకు మరణించారు.

వారిలో నలుగురు నాలుగు నెలల నుంచి సంవత్సరం లోపు పిల్లలు. మిగిలిన ఇద్దరు మదిర సమీపాన గల మాకినేనిపాలెం శ్రీలు.

నీటి కొరత

మదిరలో నీటి కొరతను వెంటనే తీర్చవలసినదిగా సర్పంచ్ శ్రీ కోన విశ్వనాథం గుప్త ప్రకటించారు. పశువులకు కూడా నీరులేదని. వ్యవసాయ పనులు జరుగడం లేదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

దివాకాశం

బందరుపేట గెడ్డపై వంతెన నిర్మాణం అవశ్యకత

బందరుపేట గ్రామం కళింగపట్నానికి చేరువగావున్నది. మహమ్మదీయ దండయాత్రల కాలంలో ఈ గ్రామానికి అరిబ్బు నాయకులవలన ఈ పేరు సంక్రమించినది. కళింగపట్నానికి ఈ గ్రామానికి మధ్య సముద్రపుకయ్య గెడ్డ, ఏరు దివున్నది. ఈ కయ్యపై వంతెన ఏదీ లేదు. ప్రజల రాకపోకలకు ఈ గెడ్డ ప్రజల ఆవరోధంగా వున్నది పోటుపాటుల ననుసరించి సముద్రజలాలు గెడ్డలోకి వచ్చినపుడు ప్రజలు ప్రయాణంచేయడందుష్కరంగాఉండును. పాటుకు నీరు ఎళ్ళినతరువాతనే ప్రయాణం జరుగుతుంది. చేపలరవాణా బండ్లకు ఈ దుర్గతిఅవిచార్యం. ప్రజలకుకావలసినఆహార పదార్థాలను పంటల నుంచి తెచ్చుకొనవలెనంటే యమయాతనలను అనుభవిస్తున్నారు. ప్రతి యేటా కొందరు ఈ గెడ్డలో పడి దావడం కూడా కలదు.

సముద్ర తీరాన వున్న ఈ గ్రామం చేపల వేటకు ప్రసిద్ధి. ఇక్కడి సముద్ర జలాలలో లభ్యత విశేషంగా వున్నందున సౌరు చెలకు ఇది ఆవాస భూమి. పెక్కు గ్రామాలనుంచి వచ్చిన మత్స్య పారిశ్రామికులు, పేటా వలసలు ఏర్పరుసుకొని, ఇక్కడ చేపలను పట్టి దేశిస్తున్నారు. ఈ గ్రామానికి మూడు వైపులా జలం ఆవరించి వున్నది. నాలుగవ దిక్కున ఈ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యాలయానికి వెళ్ళవలెనంటే మూడు పైప్లు కప్పుపట్టలను, పరుగుతోటలను దాటివెళ్ళాలి. చేపలను ఉప్పులో ఊరవేయవలెనంటే కళింగపట్నానికి తీసుకపోవాలి. ఇక్కడు ఉప్పుబాడి కూడా అక్కడులేదు

అధిక సంతానోత్పత్తికి ఈ గ్రామం అగ్రగణ్యం కలుషితాలు ప్రతిచోటా అసంఖ్యాకం. మలేరియా, డిసెంటరీయాలతోపాటు మధుపానం వల్ల ప్రభవించిన రోగాలున్నాయి. పైగా మంచినీటి కొరకు భగీరథ ప్రయత్నం చేయకతప్పదు. సముద్రపు నీరు ప్రకోపించిన మరు ప్రదేశంలో చెలమలు తీసి నీరు తోడుకుంటారు. రాత్రి సృగాలాల సంచారంతో ఈ చెలమలు చిందువందర చేయబడి జలం కళ్మలం అవుతుంది. పురీషసంసిక్త జలాలను త్రాగినందువల్ల మరికొన్ని రోగాలు సంప్రాప్తమవుతున్నాయి.

వైద్య సౌకర్యం కొరకు రోగులు కళింగపట్నానికి కాని, శ్రీకాకుళం కాని వెళ్ళకతప్పదు. నాటి రకం ఇంజక్షనులనిచే వైద్యులు మాత్రం ఈ గ్రామానికి తరుచుగా వస్తారు. అయిదవ తరగతి తదివిన బాలురు ఇక్కడ ప్రాథమిక పాఠశాలనుంచి కళింగపట్నం హైస్కూలుకు వెళ్ళవలసి, ఈ గెడ్డ వుండడం వలన పై చదువులకు స్వస్తి చెప్పవలసి వస్తున్నది. ఈత తెలిసిన బాలురు మాత్రం నాహసం చేసి గడుగుతున్నారు.

ఇన్ని సంకటాలకు గురవుతున్న ఈ గ్రామానికి ఈ గెడ్డపై వంతెన నిర్మిస్తే ప్రజల వైద్య సౌకర్యాలకుగాని, చేపల రవాణాకుగాని, ఇతర దైనందిన కార్యక్రమాలకుగాని సౌలభ్యం ఏర్పడుతుంది ప్రభుత్వం ఈ గెడ్డపై వంతెన నిర్మించడానికి వెంటనే పూనుకొనవలెనని కోరుతున్నాను.

కొమర శంకరనారాయణ

అధ్యక్షుడు, ఆంధ్ర మత్స్య పారిశ్రామిక సంఘం, శ్రీకాకుళం.

•

చిత్రకళోపాధ్యాయుల సమస్యలు

విద్యారంగంలో చిత్రకళ బోధనకు గల ప్రముఖస్థానాన్ని విద్యావేత్తలందరు అంగీకరించినదే. కాని, పాఠశాలలో ఈ కళయొక్క అనుగుణంగా చిత్రకళ అభివృద్ధి పొందడం లేదు.

ఎక్కువ మంది ప్రధానోపాధ్యాయులు, పరీక్షాధికారులు మిగతా సబ్జక్టులకలె దీనియందు శ్రద్ధహనపడంలేదు. ఈ కళాధ్యాసం బచ్చికం అవడంవలన విద్యార్థులలో లక్ష్యం కొంచపడుతున్నది.

చిత్రకళా బోధనాంశాలలో అన్ని రకాలైన్న చిత్రాలను చేస్తి మిగతా సబ్జక్టుల వలె, పరీక్షలు జరిపి, మార్కులను నమోదు చేసే ఏర్పాట్లు విధిగా ఉండాలి. అన్ని సబ్జక్టులతోపాటు చిత్రలేఖనం కూడా కనీసం పదిశాతం మార్కులు సంపాదించే విద్యార్థియే ఆయా పరీక్షలలో ఉత్తీర్ణుడైనట్టుగా ఎంచాలి.

ఉన్నత వృత్తి విద్యల నభ్యసించే విద్యార్థులకు ప్రథమ దశలోనే ఇటువంటి గట్టిశిక్షణ ఇవ్వడం లాభకారి అవిశ్వాసం.

వడ్డెపాటి వీరబ్రహ్మాచార్యులు,

కంకరబపాలెం.

•

పాల పంపిణీలో అవకతవకలు

ఉన్నతాదర్శంతో, విజయవాడలో ప్రారంభించిన పాలపరపర వసకం, ఆదర్శలక్ష్యాలు లేని ఉద్యోగుల వ్రవర్తన వల్ల సక్రమంగా కొనసాగడంలేదు.

చేసవికాలం కనుక విద్యేతరులు కోటాలో తక్కువ పోయరంలో అసహజం లేదుకాని, వ్యక్తులను బట్టి ఆ "తక్కువ" వుంటున్నది.

వారం రోజులుగా నేను స్వయంగా "బూత్" దగ్గరకువెళ్ళి "క్యూ"లో నిలబడుతున్నాను. బూత్‌లో పాలు పంపిణీచేసేవారు పక్షపాతం లేకుండా పాలుపోసిన పూటలేదు. లిటరు పోయవలసిన కార్డుకు కొందరికి లీటరూ పోస్తూ, మరికొందరికి పావులీటరు కూడా పోస్తున్నారు. అయిదవ తేదీ ఉదయం తొమ్మిదవ బూత్‌వద్ద 14 కార్డులకు అసలు పాలుపోయలేదు అదేమని అడిగితే "మా యిష్టం" అన్నారు.

"సేల్స్ మేనేజరుకు" ఈ విషయం దరఖాస్తు చేశానంటే "చేసుకో" అన్నారు. అంటే బహుశా సేల్స్ మేనేజర్ అంటే ఖాదా వీరికి భయంలేదు. అనుకొనాలా? "క్యూ" అనేది కొందరికేగాని, అది కూడా అందరికీ నిర్దేశించినట్టు కానరాదు.

సేల్స్ మేనేజరుగాని ఇతర అధికారులుగాని సేల్స్‌బూత్ తనిఖీ చేయడం ఇంతవరకు జరిగినట్టులేదు.

దీనికి సంబంధించిన అధికారులు ఇప్పటికయినా వెంటనే కదిలి, మాట్లాడడం కూడా సరిగా తెలియని ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకొని, ప్రజలను అసభ్యంగా దూషించే వారిపై ఈ విధంగా ప్రకటన చేయడం జరిగే పద్ధతిలో కృషిచేస్తారని ఆశిస్తాను.

ఆంధ్రేతర, కొన్న బూత్‌లో పనిచేసే వ్యక్తులు కనీసం స్త్రీలవల్ల అయినా దురుసుగాను దూషణపూర్వకంగాను మాట్లాడకుండావుండేటట్టు చర్యలుగైకొనాలి.

ఉదయం నాలుగు గంటలనుంచి ప్రజలు ఎదురు తెన్నులు చూసూ కూర్చుంటే, ఆరు, ఆరున్నర గంటలకు పాలు వస్తాయి. ఇంత ఆలస్యంగా బూత్ వద్దకు పాలు ఎందుచేత వస్తున్నాయో అధికారులు దృష్టిపెడతారని ఆశిస్తున్నాను.

ఒక కార్డు హోల్డరు,

విజయవాడ.

మున్సిపల్ ఎన్నికలలో పాల్గొనడానికి జనసంఘం సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8— ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే మునిసిపల్ ఎన్నికలలో పోటిచేసే నిమిత్తం జనసంఘం వున్నదని రాష్ట్ర జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ చెప్పారు.

పట్టణాలను చేర్చి చేసిన చురుకుగాపాగుతున్నదని జనసంఘం తాలూకా, జిల్లాగాలనుచైతన్యవంతం చేసి ఎన్నికలు జరిగే 75 మునిసిపాలిటీలను చేజిక్కించుకోడానికి తీవ్ర కృషి జరుపుతున్నదని ఆయన పేర్కొన్నారు.

ఏలూరు, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, మదనపల్లి, కదిరి, చిత్తూరు, నెల్లూరు మరియు మద్రాసు లకు

పిలుపు



మీ వ్యాధులనికి ఈ క్రింది చోట్ల సంప్రదించండి: కవిరాజ పండిత దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి.

విశాఖపట్నం: జూన్ 8 హోటల్ డిటి, దాబా గార్డెన్స్ ఫోన్: 2331.

రాజమండ్రి జూన్ 9 శాంతి నివాస్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ఫోన్: 26.

మచిలీపట్నం: జూన్ 10: ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.

విజయవాడ: జూన్ 11 ఉ॥ 7.30 నుంచి మ॥ ఒంటిగంటవరకు, సా॥ 4.00 నుంచి 7.30 గం॥వరకు వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగరం, ఫోన్: 288.

గుంటూరు: జూన్ 12 ఉదిన శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181.

ఒంగోలు: జూన్ 13 కొచ్చిన్ కేఫ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.

నెల్లూరు: జూన్ 14 శ్రీ కోమల లాడ్జి, కెనరా బ్యాంకు కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఎదురుగా, ఫోన్: 376.

తిరుపతి: జూన్ 15 బాలాజీ లాడ్జి.

మదనపల్లి: జూన్ 16 అశోకా హోటల్.

కదిరి: జూన్ 17 జైరామ్ విలాస్, పోస్టు ఆఫీసు రోడ్డు.

చిత్తూరు: జూన్ 18 శాంతి విహార్, లాడ్జింగు హౌస్, హై రోడ్డు, ఫోన్: 412.

నెల్లూరు: జూన్ 19 (ఉ॥ 7.30 నుంచి సా॥ 4.00 గం॥ వరకు). పేపర్ లాడ్జి, నెం. 5, కె. వి. ఎస్. చెట్టి వీధి.

మద్రాసు: జూన్ 20, 21 (ఉ॥ 7.30 నుంచి మ॥ ఒంటిగంటవరకు, సా॥ 4.00 నుంచి 7.30 గం॥వరకు). ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఇరియట్స్ రోడ్డు, మైలాపూర్ ఫోన్: 89111.

గమనిక: సంప్రదించడానికి గంటలను పేర్కొనబోట ఉ॥ 7.30 నుంచి

రాష్ట్ర ఆర్థికకు గడ్డు పరిస్థితి

శ్రీ కె. వి. నారాయణరెడ్డి వివరణ

హైదరాబాద్ జూన్ 8— రెండవ త్రైమాసం వాయిదాల వసూలును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేయకపోతే రాష్ట్రపు ప్రస్తుత సంవత్సరం ఆర్థిక అమలు ఆధారపడి వున్నదని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం కనుక ఇందుకు అంగీకరించకపోతే, మన ఆర్థిక పరిస్థితిలో పడగలదని శ్రీ నారాయణరెడ్డి చెప్పారు.

ప్రణాళికల సలహాదారుడు శ్రీ డి. నరేశ్ ఇక్కడ మన అధికారులతో గత మూడు రోజులనుంచి రాష్ట్ర ప్రణాళిక గురించి చర్చలు జరిపారని వ ణాళిక మొత్తం వ్యయం 75 కోట్ల రూపాయలకు స్థూలంగా ఆయన అంగీకరించా వి మ త్రి అన్నారు.

మొదటిబుణం మొదటి వాయిదా కింద 13 కోట్ల రూపాయలను చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం వత్తిడి తెస్తున్నది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా వున్నందున రెండు బుణాల వాయిదాలను చెల్లించే స్థితిలో రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం లేదు.

ప్రస్తుతం ధిల్లీలో వున్న రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ విషయమై కేంద్ర ఆర్థిక మంత్రితో చర్చలు జరుపగలరని శ్రీ నారాయణరెడ్డి తెలిపారు.

పాఠశాలలలో ప్రవేశాలు

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరేట్ ప్రకటన

హైదరాబాద్, జూన్ 8— స్థానిక పాఠశాలలలో తమ పిల్లలను చేర్చగోరు తల్లిదండ్రులు, సంరక్షకులు మొట్టమొదట ఆయా పాఠశాలల హెడ్‌మాస్టర్లను కలుసుకోవాలి ఏలైన ఇబ్బందులు ఎదురైతే పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్‌ను కలుసుకొని తెలుపుకోవాలని తెలియచేస్తూ నేడిక్కడ ఒక ప్రకటన విడుదలైనది.

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ డైరెక్టరేట్ ఒక ప్రకటన చేస్తూ అడ్మిషన్ల విషయమై హైదరాబాద్ నగరంలో ఎట్టి ఇబ్బందులు వుండవని తెలిపింది.

14, 15 తేదీలలో ఎం. ఎ; ఎం ఎస్‌సి. స్టాటిస్టిక్స్ ప్రాక్టికల్ పరీక్షలు

హైదరాబాద్, జూన్ 8— ఎం. ఎ. ఎం ఎస్‌సి. (ఫైనల్) స్టాటిస్టిక్స్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి, ఏప్రిల్ నెలలో హోలరయిన అభ్యర్థులకు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో 14, 15వ తేదీలలో ఉదయం 9 గంటలనుంచి జరుగుతాయని విన్న ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్రంలో పలుప్రాంతాలలో అగ్నిప్రమాదాలు

ముగ్గురి మృతి

హైదరాబాద్ జూన్ 8— రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో మొన్న జరిగిన వాలు అగ్నిప్రమాదాలవల్ల 70 సంవత్సరాల వయస్సుగల ఇద్దరు స్త్రీలు, ఆరు సంవత్సరాల వయస్సు గల ఒక బాలుడు మరణించినట్లుగా విన్న ఇక్కడికందిన అధికారవార్త ద్వారా తెలుస్తున్నది.

ఖమ్మం జిల్లా అమ్మవపాలెం గ్రామంలో మొన్న రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం వల్ల 183 ఇండ్లు పూర్తిగా దగ్ధమవగా 118కుటుంబాలవారు నిరాశ్రయులయినట్లుగా ఒక అధికార వార్త తెలుపుతున్నది ఖమ్మం జిల్లాలో ఈ వారంలో జరిగిన పెద్ద అగ్ని ప్రమాదాలలో ఇది రెండవది.

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట వద్ద మొన్నరాత్రి జరిగిన ప్రమాదంలో 300 ఇండ్లు పూర్తిగా కాలిపోగా 70 సంవత్సరాల వయస్సుగల ముసలి స్త్రీ మంటలకు ఆహుతయినది. పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరువద్ద జరిగిన ప్రమాదంలో 90 ఇండ్లు దగ్ధమైనకాగా ఆరు సంవత్సరాల బాలుడు సజీవ దహనమయ్యాడు. తోలపాలెంలో 120 ఇండ్లు దగ్ధమవగా 70 సంవత్సరాల ముదుసలి స్త్రీ మంటల కాహుతి అయినది.

నష్టాన్ని గురించిన అంచనా, నష్టపోయిన సొమ్ము గురించి వివరాలు తెలియరాలేదు.

విజయవాడలో

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 8— నిన్న మధ్యాహ్నం 2.45 గంటలకు విజయవాడ గొల్లపాలెం గట్టుపై అగ్ని ప్రమాదం జరిగింది. వంద అడుగుల ఎత్తుకొండపై వున్న మూడు గృహాలు పరకుపాక ప్రీతి అయాయి.

మధిగాలి అధికంగా వుండడంచేత కొండమీద కల ఇండ్లపై మండుతున్న ఆకులు ఎగిరి ఎదిగర ప్రాంతాల ఇండ్లపై పడ్డాయి. పేటమొత్తం భస్మీపటలం కాగలదని ప్రజలు భయ భ్రాంతులయారు.

అగ్నిమాపకదళం సత్వర దర్శల పల్ల మంటలు వ్యాపించలేదు. మూడు జీపుల ట్రైలర్‌తో వాటి మంటలను అదుపులో కి తెచ్చారు. డివిజనల్ ఫైర్ ఆఫీసరు శ్రీ వి. కె. ఎస్. ప్రకాశరావు, ఫైర్ ఆఫీసరు మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యం వహించి చురుకుగా, ఎంతో కష్టంతో అగ్నిజ్వాలలతో పోరాడి అదుపులోకితెచ్చి పీడను నివారించారు.

రెండవటౌన్ సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్ శేషగిరిరావు తమ సిబ్బందితో ఎర్పాటు చేశించారు.

ఏమైనా, గొప్ప ప్రమాదం తప్పినదని పౌరులు భావిస్తున్నారు. అగ్నిమాపక దళం వారి కృషే ఇందుకు కారణమని స్థానికులు వారిని ప్రశంసించారు.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 8— ఖమ్మం జిల్లా వందితాపురంలోని అగ్నిప్రమాదబాధితులకు సత్వరం సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి శాసనసభ్యుడు శ్రీ గోగినేని సత్యనారాయణరావు, ఇల్లెందు నియోజకవర్గ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

వందితపురంలో మూడవ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 10 లక్షల రూపాయలు విలువగల ఆస్తి నష్టమైపోయినది.

ముఖ్యమంత్రి సహాయనిధినుంచి 20 వేల రూపాయలను మంజూరు చేయవలసిందిగా వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ప్రత్యక్ష చర్యకు గ్రామోద్యోగుల నిర్ణయం

హైదరాబాద్, జూన్ 8— గ్రామోద్యోగుల భద్రతకు సంబంధించిన ప్రస్తుత అనిశ్చిత పరిస్థితులు కొనసాగే పక్షంలో ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం ప్రత్యక్ష చర్యకు పూనుకొనాలని నిర్ణయించింది.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ విన్న ఈ విషయాన్ని తెలియజేశారు.

గ్రామోద్యోగుల పరిస్థితి విషయంలో ప్రభుత్వం వెలిబుచ్చుతున్న అసహ్యవైఖరి, విరుద్ధ అభిప్రాయాలు గ్రామోద్యోగులలో ఆందోళన కలిగిస్తున్నవని ఆయన అన్నారు.

ప్రభుత్వం ప్రభుత్వం దృష్టికి కొనివారడానికి ఈ నెల ఎనిమిదవ 17వ తేదీ వరకు ఉరవన వారం జరపాలని ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం నిర్ణయించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గం 18 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమై మెమొరాండం తయారుచేసి, స్పీకర్‌కు, ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు శాసన సభ్యులకు పంపిస్తుంది.

ఆంధ్రరత్న జయంతి

అమలాపురం, జూన్ 8— "ఆంధ్రరత్న" శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి 12 వ తేదీన జరగనున్నదని గోష్ఠి అధ్యక్షులు శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు తెలియజేశారు.

క్రీడాభిరామం

సర్బిటన్ హాకీ మ్యాచ్:

లండన్ జట్టుపై ఇండియా టూరిస్టుల ఘనవిజయం

లండన్, జూన్ 8—

ఇండియా హాకీ జట్టు, లండన్ హాకీ జట్టుల మధ్య నిన్న రాత్రి ఇక్కడ సర్బిటన్‌వద్ద జరిగిన అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లో ఇండియా జట్టు 2-0 స్కోరుతో గెలుపొందినది

దీనితో మొత్తం 10 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో ఇండియా జట్టు పాల్గొన్నది.

హాకీ ఆటలో ప్రపంచ ఛాంపియన్ అయిన ఇండియాజట్టు ఆట ప్రారంభం నుంచి మంచి అధిక్యంలోనే వున్నది.

ఇండియా జట్టులో గొప్ప విశేషం అందరూ కలిసి కట్టుగా క్రమశిక్షణతో ఆడడం.

ఇంగ్లండు జట్టులో ఇంటర్నేషనల్ ఆటగాడు జి. దవన్, కెప్టెన్ పి. యాంగేర్‌ల మిట్టరి సతిభావంతంగా ఆడాడు.

ఆట ప్రారంభమైన ఎనిమిది నిమిషాలకు ఒనోదికుమార్ గోలును సాధించడంతో ఇండియా జట్టుకు అధిక్యత లభించింది.

ఇండియా జట్టులో వి. అమర్‌జిత్‌సింగ్, సతిపాల్ ఆట మిక్కిలి ప్రశంసనీయంగా వున్నది. మొత్తంమీద జట్టు అందరూ ఆటలో ఒక విశిష్టతను కనబరచారు.

ఆట ప్రారంభమైన 12 వ నిమిషంలో ఇందర్‌సింగ్ ఇండియా జట్టుకు మరొక గోలును సాధించడంతో లండన్ జట్టుకు విజయావకాశాలు సన్నగిల్లాయి.

తరువాత ఎంతగా ప్రయత్నించినప్పటికి లండన్ జట్టుకు విజయం దక్కలేదు

భారతీయ టెన్నిస్ ఆటగాళ్ళ ప్రతిభ

లూథర్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ మూడవ రౌండుకు చేరిక

లండన్ జూన్ 8— బార్నెట్‌లో మొన్న జరిగిన లూథర్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ రెండవ రౌండులో ఇండియా ఆటగాళ్ళు పినయ్ ధవన్, శ్యాం మినోత్రాలు గెలుపొంది మూడవ రౌండును చేరుకొన్నారు.

పినయ్ ధవన్ 6 2 6.2 స్కోరుతో బ్రిటన్ ఆటగాడు ప్రాట్‌పై గెలుపొందగా శ్యామ్ మినోత్రా మరొక ఇండియా ఆటగాడు రాజా వెంకటేశన్‌పై 6.4 6.4 స్కోరులో గెలుపొందాడు.

మరొక మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన కొవిషి స్విట్జర్లండ్ ఆటగాడు ఎం. ఫ్రెనె చేతిలో ఓటమి పొందాడు.

మహిళల సింగిల్స్‌లో ఇండియాకు చెందిన బేగం రఫీ ఖాన్ 6.1, 8.10 6.4 స్కోరుతో బ్రిటన్‌కు చెందిన మిస్ ఆర్చర్డ్‌పై ఓడిపోయారు.

ఇంగ్లండు, ఇండియాల మొదట టెస్టు మ్యాచ్ ప్రత్యక్షవాఖ్యానం

బొంబాయి, జూన్ 8— ఇండియా ఇంగ్లండు జట్టులమధ్య జరిగే మొదటిక్రికెట్ టెస్టు మ్యాచ్ ప్రత్యక్ష వ్యాఖ్యానం బొంబాయి ఆలిండియా రేడియో కేంద్రం ప్రసారం చేస్తుంది.

బి. బి. సి. రేడియో కేంద్రం కూడ ఈ వ్యాఖ్యానం రికార్డు చేయబడుతుంది

క్రికెట్ టెస్టు జరిగే అయిదు రోజులు ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని బొంబాయి రేడియో కేంద్రం నుంచి సాయంత్రం ఆరున్నర నుంచి 11 గంటలవరకు ప్రసారం

ఆంధ్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్

టోర్నమెంట్‌ల నిర్వహణకు వివిధ సంఘాలకు అనుమతి

గుడివాడ, జూన్ 8 — ఈ రాష్ట్ర ప్రదేశాలలో టోర్నమెంట్‌లను నిర్వహించడానికి ఆంధ్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అనుమతి ఇచ్చింది:

1. తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రిలో మంచుతో నిండివుండే లేహ్‌నగరంలో మొన్న ఆలస్యంగా జనరల్ ఎన్నికలు జరిగినప్పుడు ఒక అధికారి ఓటు చేయ లసినతీరును గురించి ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

వింబుల్డన్ టెన్నిస్‌లో పాల్గొనే ఇండియా జూనియర్ జట్టు

15 వ తేదీన ఢిల్లీ నుంచి విమానంలో ఇంగ్లండు పయనం

మద్రాసు జూన్ 8 నేషనల్ జూనియర్ టెన్నిస్ ఛాంపియన్ అనంది అమృతరాజ్ వచ్చే సోమవారంనాడు ఇక్కడినుంచి ఢిల్లీ వెళతారు. అక్కడ నుంచి ఇంగ్లండు వెడతారు.

ఢిల్లీకి చెందిన బలరామ్‌సింగ్ కలకత్తాకు చెందిన గోరే మిశ్రా, ఆనంద్ అమృతరాజ్‌తో కూడిన జూనియర్ జట్టు 15 వ తేదీన విమానంలో ఢిల్లీ నుంచి లండన్ బయలు దేరి వెడుతుంది.

శ్రీ బి. ఆర్. కపాడియా జట్టు వెంట మేనేజరు-కోచ్‌గా వెళతారు.

30 వ తేదీన ప్రారంభంకానున్న జూనియర్ లండన్ పోటీలో ఆడడానికి ముందుగా ఇంగ్లండులోని కొన్ని టోర్నమెంట్‌లో అమృతరాజ్ పాల్గొంటారు

జూలై ఎనిమిదవ తేదీ ఇతర దేశాల పర్యటనను ప్రారంభించి ఇంగ్లండుకు తిరిగిన మొదటి వారంలో ఇండియా జట్టు తిరిగివస్తుంది. ఇంగ్లండులో మరి కొన్ని టోర్నమెంట్‌లో పాల్గొన్న పిదప సెప్టెంబరు మొదటి వారంలో ఇండియా జట్టు స్వదేశానికి తిరిగి రాగలదని తెలుస్తున్నది

జంట నగరాలలో రేషన్ కార్డులు వున్నవారికి నెలసరి బియ్యం కోటా

హైదరాబాద్, జూన్ 8 — జంటనగరాలలో మెరుగైన బియ్యం నిల్వలు తగినన్ని వున్నందున రేషన్‌కార్డులు వున్నవారందరికీ 15 వ తేదీనుంచి నెలసరి బియ్యం కోటాలను ఇవ్వడానికి నిర్ణయించినట్టు ఇక్కడి అధికార రీత్యా ప్రకటించారు

ధాన్యం కొనుగోలుకు వ్యక్తుల నియామకం

హైదరాబాద్ జూన్ 8—షెల్లర్ మిల్లులు, షెల్లర్—కం—హల్లర్ బియ్యం మిల్లులను నడపడానికి రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ రెగ్యులేషన్ చట్టం కింద లైసెన్సులు వున్న వారినందరినీ సాక్ హోల్డర్లు అమ్మచూపిన ధాన్యాన్ని కంట్రోల్ దరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నామినేట్ చేసినది.

హైదరాబాద్‌లో నీటి పన్నులు పెరిగే సూచనలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 8— ఉస్మాన్ సాగర్ (గండిపేట) నుంచి మంచినీటిని వినియోగదారులకు మునిసిపల్ అధికారుల ద్వారా సరఫరా చేయాలంటే నీటిపన్నులను పెంచే అవకాశం వున్నది.

మునిసిపల్ అధికారులకు పబ్లిక్ వర్క్స్ శాఖ ఉప కార్యదర్శి వ్రాసిన లేఖలో పై సూచన వున్నది సరఫరాచేసే ఎక్కువ నీటికి మంజీరా నీటి రేట్లు (ఎయ్యి గ్యాలన్‌లకు రు. 1.80) వర్తింపచేయబడునని ఉప కార్యదర్శి ఆ లేఖలో తెలిపారు.

హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాలకు ఉస్మాన్‌సాగర్ (గండిపేట) నీరునే సరఫరా చేస్తున్నవన్నటికి సికిందరాబాద్ ప్రాంతానికి, మూసీనదీ ప్రాంతానికి ఇప్పుడు మంజీరా నీటినే సరఫరా చేస్తున్నారు.

ఉస్మాన్‌సాగర్ నుంచి సరఫరాచేస్తున్న నీటికి వెయ్యి గ్యాలన్‌లకు 17 పైసల చొప్పున వసూలు చేస్తున్నారు. మంజీరా నీటి సరఫరాకు అదనంగా వసూలు చేస్తున్న పబ్లిక్ వర్క్స్ శాఖ మాత్రం వెయ్యిగ్యాలన్‌లకు రు 1.80 ఇవ్వాలని కోరుతున్నది.

సికిందరాబాద్‌కు సరఫరా చేస్తున్న మంజీరా నీటి రేట్లను పెంచవద్దని ప్రభుత్వానికి మునిసిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘం విజ్ఞప్తి చేసినది.

ఉత్తర ప్రత్యుత్తరాల తర్వాత వెయ్యి గ్యాలన్‌లకు 17 పైసల రేటుచొప్పున 2 72 మిలియన్ గ్యాలన్‌లను సరఫరా చేయడానికి ఆపైన సరఫరా చేసే నీటికి వెయ్యి గ్యాలన్‌లకు రు 1.30 రేటు చొప్పునవసూలు చేయడానికి పబ్లిక్ వర్క్స్ శాఖ అంగీకరించినది.

కంటోన్మెంటు అధికారులకు సరఫరా చేస్తున్న నీటికి వెయ్యి గ్యాలన్‌లకు రూపాయి మాత్రమే వసూలు చేస్తున్నారు.

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ జూన్ 12 13 తేదీలలో కలకత్తాను సందర్శించనున్నట్టు న్యూఢిల్లీ వార్త.

విపణివీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 8—

పండి 1 కిలోగ్రాము	352.00
" 10 గ్రాములు	3.55

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	380.00
పాలకొల్లులో	350.00
అమలాపురంలో	340.00

ధాన్యం

అక్కుబస్తు	81.13
పెండ్లు	87.13

బియ్యం

అక్కుబస్తు	36 50
పెండ్లు	78.02

అపరాలు

కందులు	133.00
మినుములు	181.00
పెసలు	140.00
శనగలు	160.00
వేరుశనగకాయలు	126.08
వేరుశనగ పప్పు	206.25
వేరుశనగ నూనె	430.10

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు జూన్ 8—

వేరుశనగ నూనె	418.00
వేరుశనగ పిండి	49 00
వేరుశనగపప్పు	157.00
ఆముదం నూనె	320.00

షేక్ అబుల్లా

మద్రాసు జూన్ 8 — షేక్ అబ్దుల్లాను నేటి ఉదయం కొచెరి విమానంలో మీనంబాకం విమానాశ్రయంనుంచి ఢిల్లీ తీసుకొని వెళ్ళారు.

కొడైకెనాల్‌నుంచి రైలులో వచ్చిన తర్వాత ఆయన ప్రభుత్వ అతిథి గృహంలో కొంతసేపు ఆగారు.

ఢిల్లీలో వైద్య పరీక్ష నిమిత్తం తీసుకొని వెళ్ళబడుతున్న షేక్ అబ్దుల్లాతోపాటు ఆయన భార్య, కుమార్తె కూడా వున్నారు.

ఏమండోయ్! ఒక్కమాట-
మీ వయస్సు మాకుచెప్పకండి.
మీ మనస్సు మాకు తెలపకండి.
అయినా మీ మనస్సు మయూరాలా
పురివిప్పుతుంది. నాట్యంచేస్తుంది.
మీ వయస్సు మిమ్మల్ని మరిపించి
తన్ను మరిపిస్తుంది.
అదే మహిమా యీనాట్యశాస్త్రంలో
యిమిడి వుంది.
కళాఖండ ఫిలింస్ భామావిజయంలో
నృత్యాలు, నాట్యాలు కోకొల్లలు.
తొలిన్న, తకధిన్న అంటూ మీ
కోరికలు తాళం వేస్తూ చిందులు
వేయించగలిగే అవకాశం అబిత్ర నృత్యదర్శకులమైన మాకు
దొరికింది. హీరో ఏకపత్నీవ్రతుడనంటూ భోష్టుంచు
కునివ్రతాలే "ఈ జీవ్రతుడు ఎన్నిజన్మలెత్తాడో! ఎంతమంది
భార్యల్ని మార్చాడో! పిచ్చివాడా" అంటూ మోహిని పోసే నృత్య
విలాసాలకు తన్నుతాను మరచి ఆ మేలో ఒదిగిపోయాడు.
ఇంకప్రక్షకులం మనమాటచెప్పాలా?
చూస్తారుగా మీరే!

మీ
బిన్నిసంపత్

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
16-6 1967 సంచిక

అసహాయోద్యమంలో
ఆంగ్లేయులను
హడలెత్తించిన
ఆంధ్రరత్న
గోపాలకృష్ణయ్య
సచిత్ర ప్రత్యేక వ్యాసం

మీ కాపీని ముందుగా రిజర్వు చేసుకోండి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao



మీరు విశాఖపట్టణమునకు విచ్చేసినపుడు ఆధునిక వసతులు కలిగిన "హోటల్ పూర్ణా" లో బసచేయండి